# కర్నూలు । నంద్యాల వార్త

5 జూలై, 2024 శుక్రవారం పేజీలు 4


## భూ సేకరణను త్వరగా పూర్తిచేయాలి

**వివిధ ప్రాజెక్టులకు భూసేకరణపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష**



**కర్నూలు, జూలై 04, ప్రభాతవార్త :** జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు సంబంధితులకు పరిహారం అందచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూ సేకరణ అంశం పై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ 340సి కింద నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు, సఫా కళాశాల నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న బై పాస్ రోడ్డు పనులకు సంబంధించి 2 గ్రామాలకు త్వరితగతిన పరిహారం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా నేషనల్ హైవే కింద ఎన్ని ప్రాజెక్ట లు ఉన్నాయనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.. ఆర్బిట్రేషన్ కేసులు ఎన్ని వచ్చాయి ,అందులో ఎన్ని డిస్పోస్ అయ్యాయి, ఎన్ని పెండింగ్లో ఉన్నాయని వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..

## ముసుగు వేసిన.. ఇసుక..!

- ఇసుక నిలుపుదలతో ఆగిన నిర్మాణాలు..
- పనుల కోసం తహతహలాడుతున్న కూలీలు..
- ఇసుక కోసం ఎదురు చూస్తున్న నిర్మాణదారులు..
- ఈ నెల 8 నుంచి ఉచిత ఇసుక పాలసీపై హర్షాతిరేకాలు..



"ఇల్లు కట్టుకోవాలన్నా, భవనాల సమూహాలను నిర్మించాలన్నా, రహదారులు, ప్రాజెక్టులను నిర్మించాలంటే ఇసుక అవసరం.. రహదారులు, రోడ్లు వేయాలంటే, కల్వర్టులు నిర్మించాలంటే ఇసుక అవసరం.. చిన్న, చిన్న నిర్మాణాలు చేయాలన్నా ఇసుక ఎంతో అవసరం.. ఇసుక లేకుంటే నిర్మాణాలు సాగవు..సిమెంట్ వ్యాపారం జరగదు.. ఇనుప కడ్డీల వ్యాపారం అసలే జరగదు.. వీటన్నిటితోముడిపడి ఉన్న భవన నిర్మాణ కార్మికులకు పూటే గడవదు.. ప్రస్తుత పరిస్థితుల్లో ఇసుకకు ముసుగు వేయడంతో భవన నిర్మాణ కార్మికుల దగ్గర నుంచి భవన నిర్మాణాలు కూడా ఆగిపోయాయి.. అంతేకాదు.. రహదారుల నిర్మాణం..ప్రాజెక్టుల మరమ్మత్తులు..ప్రాజెక్టుల నిర్మాణాలు..ఒకటేమిటి సిమెంట్‌తో జరగాల్సిన ప్రతి పని ఆగిపోయింది.. దీంతో ఒక రకంగా చెప్పాలంటే సమాజంలోనిర్మాణాలే ఆగిపోయాయని చెప్పవచ్చు"..

**కోసిగి, జూలై 4,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఇసుక రీచ్‌లను ప్రైవేట్ సంస్థలకు పాలకులు అప్పజేప్పయడంతో వందల వేల కోట్ల రూపాయిలు పక్కదోవ పట్టాయి.. అంతకు ముందు టీడీపీ హయాంలో ఇసుకను సరళతరం చేయడంతో అవసరమైన వారికి విరివిగా ఇసుక లభించేంది..అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ట్రాక్టర్ ఇసుక రూ.నాలుగు నుంచి రూ.ఏడు వేలు వరకు, ఒక ట్రిప్పర్ ఇసుక రూ.20 వేల నుంచి రూ.30వేల వరకు ధర పలికింది.. దీంతో పేదవాడికి ఇసుక ఎంత బంగారమైందో అర్థం చేసుకోవచ్చు.. ఇలాంటి సమయంలో 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామంటూ ఎన్నికల్లో హామి ఇచ్చింది.. ఇచ్చిన హామి మేరకు కొత్త ఇసుక పాలసీని తీసుకురావాలని నిర్ణయించింది.. ఈ నేపథ్యంలో ఈ నెల8వ తేది నుంచి ఇసుకను ప్రజలకు అందుబాటులో తేవాలని కూటమి పాలకులు కసరత్తు చేస్తునా న్నరు..

2లో

## మాజీ ఎమ్మెల్యే.. సుధాకర్ అరెస్ట్..!

- ఇంట్లో పనిఅమ్మాయిపై రేప్
- బయటకు చెబితే తల్లిదండ్రులను చంపుతానని బెదిరింపు
- పాత వివాదం.. పంచాయితీ నష్టపరిహారం చెల్లింపు..?
- పోక్సో కేసు నమోదు చేసిన కర్నూలు టూటౌన్ ఇన్స్పెక్టర్





రాజ్యాంగబద్దమైన పదవిలో ఉండి ప్రజా సేవ చేయాల్సిన వ్యక్తి కామంతో.. కళ్లు మూసుకుపోయి మైనర్ బాలికను రేప్ చేశాడు. ఒక్కసారి కాదు సుమారు 4 సంవత్సరాల పాటు ఆమెను బలత్కారిస్తూనే ఉన్నాడు. విషయం బయటకు చెబితే ఆమె తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. దీంతో ఎవరికి చెప్పుకోలేక ఆ మైనర్ బాలిక ఏళ్లపాటు నరకం అనుభవించింది. చివరకు విషయం బయటకు రావడంతో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేసి.. చేసిన దురాగతానికి ఖరీదు కట్టాడు. ఎమ్మెల్యే కావడంతో అతని ఆగడాలకు అడ్డులేకుండా పోయింది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో బాధితులకు సహకారం అందింది. పోలీసులను ఆశ్రయించారు. దీంతో పాపం పండి కటకటాలపాలయ్యాడు.

**కర్నూలు, జూలై 4, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజక వర్గం నుంచి 2019 ఎన్నికలలో జరదొడ్డి సుధాకర్ వైఎస్సార్సీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. డెంటల్ డాక్టర్గా ఉన్న సుధాకర్‌కు వైఎస్ఆర్సిపి తీర్థం అందడంతో రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పటి జగన్ గాలిలో ఆయన శాసనసభ్యుడైపోయాడు. శాసనసభ్యుడిగా ఉన్న తరుణంలో విపరీతమైన అభియోగాలు రేగడంతో, తాజా ఎన్నికలలో ఆయనకు వైయస్సార్సీపి పార్టీ సీటు ఇవ్వలేదు. దీంతో రాజకీయాల్లో తటస్థంగా ఉంటు న్నాడు. తాజా కేసు విషయాల్లో కొస్తే ... ఆయన ఇంట్లో పని చేస్తున్న మైనర్ బాలికను 2019వ సంవత్సరం నుండి రేప్ చేస్తూ, లైంగికంగా వేధిస్తూ, విషయం బయటకు తెలిస్తే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరిస్తూ ఉన్నట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొ న్నారు. ప్రస్తుతం ఆ ఫిర్యాదు దారు 19 సంవత్సరాల వయసు కలిగి ఉంది. అయితే 2019 నుంచి జరిగిన వ్యవహారం కావడంతో మైనర్ బాలికపై అత్యాచారం మేరకు పోలీసులు సెక్షన్లు నమోదు చేశారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని స్వర్ణలోక్ అపార్ట్మెంట్లో నివాసం ఉన్న డాక్టర్ సుధాకర్ ఇంట్లో... అక్కడికి సమీపంలోని సంకల్పాగ్ ప్రాంతంలో నివాసమున్న బాధి తురాలు 2019 వ సంవత్సరం నుండి ఇంటి పని చేసేందుకు సుధాకర్ ఇంటికి వెళ్ళేది. సుధాకర్ భార్య, ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయం లో... సుధాకర్ బాలికకు పోర్న్ వీడియోలు చూపించేవాడు.

• వివరాలు 2లో

## తప్పుడు కులధృవీకరణ పత్రాలతో.. కొలువుతీరిన ఉపాధ్యాయులు..!?

: ఎస్సీ,ఎస్టీ, బిసిల నిరుద్యోగులకు అన్యాయం
: త్వరలోనే పేరులతో సహా వివరాలను వెల్లడిస్తాం




**ఆత్మకూరు జూలై04, ప్రభాతవార్త:** పది మందికి చదువును అందించి విద్యార్థుల భవి ష్యత్‌ను తీర్చిదిద్దే ఉపాధ్యా యులే తప్పుడు మార్గంలో కులధృవీకరణ పత్రాలలో కులాలను వేరుచేసుకుంటూ ఉద్యోగాలు పొంది ప్రభుత్వాలను అధికారులను, పాలకులను మోసాలు చేస్తూ వేలకు వేల రూపాయాలు జీతాలు తీసుకుంటున్న నకిలీ ఉదో ్యగులపై టిడిపి ప్రభుత్వంలో ప్రత్యేక నిఘా ఉంచేనా అంటూ పలు నిరుదో ్యగ సంఘాల నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో అత్యధికంగా తప్పడు కులధృవీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉపాధ్యా యులుగా కొలువు తీరిన ఉదో ్యగులపై చర్యలు తీసుకునేనా బిసి సామాజిక వర్గానికి చెందిన కొందరు ఉపాధ్యాయులు ఎస్సీ,ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలను సృష్టించుకోని ఉద్యోగాలు సంపాదించుకోని ఎద్దేచ్ఛగా కొనసాగుతున్నారు. దీని వలన చదువుకోని ప్రభుత్వ ఉదో ్యగం కోసం ఎదురు చేస్తున్న నిరుదో ్యగ యువత ఎంతో మందినేల చూపులు చూస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో ఉదో ్యగాల పొందిన వారిపై చర్యలు తీసుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు దర్నాలు చేసేందుకు సిద్దమవుతున్నట్లు సమాచారం. త్వరలోనే శ్రీశైలం నియోజకవర్గంలో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ఉదో ్యగాలు చేస్తున్న వారి వివరాలను త్వరలోనే ప్రభాతవార్త వెల్లడించనుంది.

## పింఛన్ నిధులను స్వాహా చేసిన.. పంచాయతీ కార్యదర్శి..!

- రూ.13,000 నిధుల సొంతానికి వాడకం
- ప్రభుత్వానికి చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం
- ఎంపిడిఓకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం




**మంత్రాలయం, జూలై 4, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని ఓ పంచాయతీ కార్యదర్శి పంఛన్ నిధులను స్వాహ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలో పింఛన్‌లు పంచాగా మిగిలిన నిధులను నేటివరకు ప్రభుత్వానికి చెల్లించలేదు. పింఛన్ నిధులను స్వాహాచేసిన పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వానికి నిధులను తిరిగి చెల్లించడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల మేరకు మండల పరిధిలోని బూదూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి గత సంవత ్సరం నవంబర్, డిసెంబర్ నెలలకు గాను పింఛన్ నిధులను డ్రా చేశారు. అయితే ఈ నిధులను డ్రా చేయాలి ్సన వెల్ఫేర్ అసిస్టెంట్ రెండు నెలలు విధులకు సెలవు పెట్టింది. రెండు నెలల పింఛన్ నిధులను డ్రా చేసిన పంచాయతీ కార్యదర్శి మిగిలిన సుమారు రూ.13,000 నిధులను స్వాహ చేశాడు. నేటివరకు ఈ నిధులను ప్రభుత్వానికి చెల్లించలేదు. విధుల్లోకి చేరిన వెల్ఫేర్ అసిస్టెంట్ నిధులను తనకు ఇస్తే ప్రభుత్వానికి చెల్లిస్తానని పంచాయతీ కార్యదర్శిని కోరింది. ఆ నిధులు తనదగ్గర లేవని గ్రామానికి చెందిన ఓ వాలంటీర్‌కు ఇచ్చానని పంచాయతీ కార్యదర్శి చెప్పినట్లు తెలిసింది. ఆ వాలంటీర్‌ను అడిగితే తనదగ్గర నిధులు లేవని పంచాయతీ కార్యదర్శి వద్దే ఉన్నాయని సెలవిచ్చి నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై వెల్ఫేర్ అసిస్టెంట్ స్థానిక ఎంపిడిఓ మునెప్పకు జూన్ 19వ తారీఖున ఫిర్యాదు చేసింది. అయితే నేటివరకు ఎంపిడిఓ ప ంచాయతీ కార్యద ర్శిపై ఎటువంటి చర్యలు తీసుకో లేదు. ఈ విషయంపై ఎంపిడిఓ మునెప ్పను వివరణ కోరగా ఈ పింఛన్ నిధులు స్వాహా చేసిన విషయం తనదృష్టికి వచ్చిందన్నారు. ఈ నిధులను స్వాహాచేసిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి ్సందిగా వెల్ఫేర్ అసిస్టెంట్‌కు తెలిపినట్లు సెలవిచ్చారు.

## ఘనంగా శ్రీ విజయీంద్రతీర్థుల.. ఉత్తరారాధన వేడుకలు

-ప్రత్యేక పూజలు నిర్వహణ -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, జూలై 4, ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణంలో ఉన్న శ్రీ విజయీంద్రతీర్థుల ఉత్తరారాధన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యం లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ విజయీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వవల్లభ తీర్థులతో కలిసి మహా పంచామృతాభిషేకం, కనకాభిషేకం, మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. మూలరాముల పూజ నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం అలంకార బ్రాహ్మణ సంతర్పణసేవ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.


## విద్యావ్యవస్థకు తూట్లు.. కార్పొరేట్లకు కోట్లు..!


- పేదవిద్యార్థులకు అందని ద్రాక్షగా ప్రైవేట్ విద్య..
- నంద్యాల జిల్లాలో జోరుగా సాగుతున్న ప్రైవేట్ విద్యావ్యాపారం
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు...
- సర్కారు మారినా విద్యావ్యవస్థలో కనిపించని మార్పు..



**నంద్యాల, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధిః** నందా ్యల జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో విద్య వా ్యపారం జోరుగా సాగుతున్న విద్యాశాఖా ధికారులు పట్టించుకోకపోవడం వివేషం. పేద మద్య తరగతి కుటుంబాల విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్‌విద్యాసంస్థలు ఆశలు చూపించి జాయిన్ చేస్తు కోట్లకు కోట్లు గడిస్తున్నారు. అధిక ఫీజులతో విద్యావ్యాపారాన్ని కొనసాగిస్తు విద్యార్థులను అధికఫీజులతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు వారి సంస్థల్లో జాయిన్‌అయ్యే ముందు డిజిటల్‌లో సినిమా చూపించి వారి విద్యసంస్థ పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి అనుకూలంగా ఫీజులు ఉంటాయని నమ్మబలికారు. తీర అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్‌ఫీజులు, యూనిఫాం ఫీజులు, బుక్స్ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు అని వేలకు వేల రూపాయలు దొడ్డిదారిన దోచుకుంటున్నారు. కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్ ద్వారా ఉచిత విద్యను అందిస్తామని స్కాలర్‌షిప్‌తో చదవచ్చని ఆశలు పెట్టి తీర అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్‌ఫీజు మెటిరియల్ ఫీజలు దొడ్డిదారినదోచుకోవడం పరిపాటిగా మారింది. చిన్న చిన్న గదుల్లో విద్యబోధన చేయడం, మరియు కనీస విద్యార్హత లేకున్నావారికి ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పెట్టుకొని నడిపిస్తున్నారు. విద్యార్థులు జాయిన్ అయిన తరువాత అనేక పేర్లమీద డబ్బులు గుంజడం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. తల్లిదండ్రులను జలగల్లా పీకితూ సర్టిఫికెట్లు ఇవ్వమనిమనోవేదనకు గురిచేసు ్తన్నారు. చేరేముందు నమ్మించి చేర్పించుకున్నారని నమ్మి జాయిన్ అయితే అనేక పేర్లతో మీద డబ్బులు గుంజి నట్టెట ముంచారని తల్లిదండ్రులు గోడును వెల్లబోసుకున్నారు. సరైన వసుతుల లేకపోయినా ఉన్నటుల అనుమతులు పొంది అధికారులను మంచిగా చేసుకొని వారికిఇచ్చే మాముళ్ళను వారికి ఇస్తు స్కూల్స్ నడుపుతున్నారు. అధికారులను నిలదీసిన వారికి అధికారులు మీరు ఎందుకు జాయిన్ అయ్యారు. ప్రైవేట్ సంస్థలు అంటే ఇలాగే ఉంటాయి. మీకు ఇష్టమైతే ఉండండి. కష్టమైతే మానేయండి అని నిర్లక్ష్యంగా వ్యవహాస్తున్న వైనం కనిపిసో ్తంది. అంతే కానీ విద్యార్థులను రాసి రంపాన పెడుతున్న విద్యాసంస్థలపై ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారులు వుంటే పేద మధ్య తరగతి కుటుంబాలు విద్యార్థిని విద్యార్థుల చదువులు ఎలా ముందుకు వెళ్తాయని అవేదనవ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖాధి కారులను తక్షణమే ససె ్పండ్ చేయాలని పలువురు కోరుతున్నారు. నంద్యాల విద్యాశాఖ పరిధిలో ఎన్ని ప్రైవేట్ పాఠశాలలు, ఎన్ని ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. వాటికి అన్నింటికి అనుమతులు ఉన్నాయా అడిగినా విద్యాశాఖ నుంచి సమాచారం ఉండదు. ల్యాబ్స్, ప్లే గ్రౌండ్, పార్కింగ్ లాంటి సదుపాయాలు ఏ విద్యాసంస్థల్లో వేళ్ళల్లో లెక్కపెట్టవచ్చు. కొన్ని పాఠశాలలకు తడికెలు, రేకుల షెడ్డుల్లో నిర్వహిస్తున్నా అధికారులు తనిఖీలు చేస్తే ఒట్టు. రెండేళ్ళుగా విద్యార్థి సంఘాలు, పాత్రికేయులు అధారాలతో సహా పుస్తకాలు, స్టేషనరీ విక్రయిస్తున్నారని సమాచారం అధికారులకు ఇచ్చినా చేస్తాం, చుస్తాం అనే సమాధానం తప్ప చర ్యలు శూన్యం. అసలువిషయం ఏమిటంటే పాఠశాలలు, కళాశాలల్లో పుస్తకాలు, స్టేషనరీ విక్రయిస్తే చూసి చూడనట్టుగా వ్యవహారిస్తే ఆదాయంలో 10 శాతం విద్యాశాఖలో ఉన్నతాధికారులకు లంచం ఇస్తున్నట్లు తెలిసింది. నేటి వరకు విద్యాశాఖ తనిఖీలు ఎందుకు చేపట్టలేదో అర్థం అవుతుంది. మరోవైపు పాఠశాలలు, కళాశాలలు రెన్యూవల్‌కు రూ.30 వేల నుంచి రూ.50 వేలు లంచం ఇస్తేనే రెన్యూవల్ ఇస్తారని కొన్నివిద్యాసంస్థల అధినేతలు చెప్పుకోస్తున్నారు. అధికారులను కలుద్దాం అనేవారికి ఎప్పుడు కనిపించరు. ఫోన్లు ఎత్తరు. ఏమంటే కలెక్టరు మీటింగ్ అని చెప్పుకోస్తున్నారు. నంద్యాల జిల్లా అయినప్పటి నుంచి అన్నిశాఖల్లో అధికారలు చెప్పే విషయం ఒక్కటే కలెక ్టరు కార్యాలయంలో సమావేశం ఉందని చెప్పడం పరిపాటిగా మారింది. అధికారులు కార్యాలయాల్లో దొరక్క అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖాధికారుల్లో మార్పువస్తుందో రాదో వేచిచుద్దాం.

## శ్రీశైల మల్లన్న హుండి ఆదాయం రూ.3.98 కోట్లు





**శ్రీశైలంప్రాజేక్టు, జులై04, ప్రభాతవార్త:** శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు జరిగిన మల్లన్న హుండి లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,98,34,583/- రూపా యల నగదు రాబడిగా లభించింది. కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 28రోజులలో సమర్పిం చడం జరిగింది. అదే విధంగా ఈ హుండిలో 148గ్రాముల బంగారు, 6కేజిల 260గ్రాముల వెండి లభించాయి. అదే విధంగా 835-యుఎస్ఏ డాలర్లు, 30-యురోలు, 2-ఓమన్ రియాల్స్, 2-కత్తార్ రియాల్స్, 106-మలేషియా రియా ల్, 149-సౌదిఆరేబియా రియాల్స్, 715-యుకే పౌండ్స్, 20- యురోస్, 2-సింగపూర్ డాలర్లు, 105-కెనాడా డాలర్లు, 35-అస్ట్రేలియ డాలర్లు, 55-యుఏఈ దిర్హమ్స్, 20-సౌదిఅరేబియా రియాల్స్, 106-మలేషియా రింగిట్స్, 80-థాయ్‌ల్యాండ్‌బాట్స్, మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కి ంపును చెపట్టడం జరిగింది. ఈ కార ్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు, అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీపై.. టైంబాంబ్..!

: నందికొట్కూరులో రసవత్తర రాజకీయం
: పెను మార్పులకు శ్రీకారం
: కౌన్సిలర్లు అటా.. ఇటా..
: మున్సిపాలిటీపై కన్నేసిన రెండు బలమైన తెదేపా వర్గాలు



టిక్.. టిక్.. టిక్.. అంటూ టైంబాంబు నందికొట్కూరు మున్సిపాలిటీ చైర్మన్ గిరిపై పేలనుందా ! అంటే నందికొట్కూరు ప్రజలు అవుననే అంటున్నారు. అధికార పార్టీలో ఉన్న రెండు ప్రధాన వర్గాల రసవత్తర రాజకీయానికి మున్సిపాలిటీ కేర్‌అఫ్‌అడ్రస్‌గా మారడంతో చోటు చేసుకోబోయే పెను మార్పులతో నందికొట్కూరులో రసవత్తర రాజకీయానికి తెరలేవనుంది.

**నందికొట్కూరుటౌన్, జూలై 4, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల మున్సి పాలిటీల్లో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుట్టారు. దీంతో మున్సిపాలిటీల్లో చైర్మన్ల పదవుల్లో కదలికలు ప్రారంభమయ్యాయి. నందికొట్కూరు మున్సిపాలిటీలో కూడా ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే ఇక్కడ రాజకీయ వైబ్రేషన్స్ స్టార్ట్ అయ్యాయి. రాష్ట్రంలో అన్ని చోట్ల వైసీపీ హస్తగతంలో ఉన్న మున్సి పాలిటీల్లో తెదేపా పాగా వేస్తుం డగా, నందికొట్కూరు మున్సి పాలిటీలో మాత్రం తెదేపాలోనే రెండు బలమైన వర్గాలు తమ వారినే మున్సిపల్ పీఠంపై కూర్చోబెట్టేందుకు పావులు కదుపుతూ నువ్వా.. నేనే ..ఢీ అంటే ఢీ అంటుండడంతో రాజకీయం వేడెక్కింది. నందికొ ట్కూరులో మున్సిపాలిటీ కౌన్సిలర్ల చేరికలపై నిమిష నిమిషానికి పరిణామాలు మారుతున్నాయి. నందికొట్కూరు మున్సిపాలిటీ ఇప్పటి వరకు వైసీపీ అధీనంలో ఉంది. మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన నాడు వైసీపీ ఎమ్మెల్యే తోగూరు అర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిలు రెండు వర్గాలుగా అభ్యర్థులను నిలిపినా బైరెడ్డి సిద్దార్థరెడ్డి వర్గానికి చెందిన వారే మున్సిపల్ పీఠం దక్కించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన గిత్తా జయసూర్య ఇటీవల మొట్టమొదటి సారి మున్సి పాలిటీ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అయితే ఎవరూ ఊహించని సంఘటనలు, పరిణామాలు చోటు చేసుకున్నాయి. అధిక మెజారిటీ సభ్యులుగా ఉన్న వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్‌తో పాటు సమావేశం నుంచి మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. కాగా ఒక వర్గం టీడీపీకి చెక్ పెట్టేందుకు వైసీపీ కౌన్సిలర్లలో మెజారిటీ వర్గం మరో టీడీపీ వర్గం వారి చెంతన చేరి తెదేపా కండువా కప్పుకుని యథావిధిగా మున్సి పాలిటీ పాలకవర్గాన్ని కొనసాగించేందుకు పావులు కదుపు తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయం తెలుసుకున్న మరో బలమైన టీడీపీ వర్గ ం నాయకులు ఏళ్ల తరబడి జెండా మోశామని, తమ వర్గం వారే...

2లో

# ముసుగు వేసిన.. ఇసుక..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఈ పాలసీపై పేదవాడి నుంచి కాంట్రాక్టర్ల దాకా హర్షాతిరేకం వ్యక్తం అవుతున్నాయి..

**ఇసుక కొరతతో కూలీలు పనులకై తహతహ:**

జిల్లాలో భవన నిర్మాణ పనుల కోసం కూలీలు తహతహలాడుతున్నారు.. ఇసుక కొరతగా ఏర్పడడంతో పనులు లేక అల్లాడుతున్నారు..గత మూడు నెలలుగా ఇసుక సరఫరా ఆగిపోవడంతో ఎక్కడికక్కడే నిర్మాణాలు ఆగిపోయాయి.. ముఖ్యంగా జిల్లాలో కూలీ పనులు చేసేందుకు పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి కర్నూలు, అనంతపురం వస్తున్నారు.. అంతేకాకుండా ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం పరిసర ప్రాంతాల నుంచి కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు వచ్చి ఉన్నారు..కర్నూలు లోని బళ్లారి చౌరస్తా, సీక్యాంపు, తదితర కూడళ్ల వద్ద ఉదయమే పనుల కోసం కూలీలు వేచి చూస్తుంటారు.. భవనాల నిర్మాణాల కోసం ఆ కూలీలకు మేస్త్రీలు పనులు కల్పించడం ఆనవాయితీగా మారింది.. ఈ క్రమంలో గత మూడు నెలలుగా ఇసుక లేకపోవడంతో పనులు ఆగిపోయిన కారణంగా వలస కూలీలు అప్పులు చేసుకుని మరీ పూట గడుపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.. దీంతో ఈ నెల 8 నుంచి ఇసుక అందుబాటులోకి రాబోతుందని తెలుసుకున్న కూలీలు ఉపాధి దొరుకుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు..ఇక మేస్త్రీలు, కాంట్రాక్టర్లు కూడా మళ్లీ వారికి చేతి నిండా పనులు దొరికే రోజులు రానున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

**ఇసుక పాలసీపై సర్వత్రా ఎదురు చూపు:**

ఈ నెల 8 నుంచి ఇసుకను ప్రజలకు అందుబాటులో తేనున్నామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం ఇసుక పాలసీపై ఎటువంటినిర్ణయం తీసుకుంటుందోనని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. గతంలో టీడీపీ హయంలో ఇసుక అవసరమైన వారు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే పరిస్థితి ఉండేది..సంబంధిత రసీదు ద్వారా ట్రాక్టర్లు, రీచ్‌లలోకి వెళ్లి.. అక్కడ కూలీలు ఇసుక నింపడానికి మాత్రమే డబ్బులు తీసుకుని ఇసుకను ఉచితంగా లోడ్ చేసేవారు.. మళ్లీ అలాంటి పరిస్థితి వస్తుందా.. లేక క్యూబిక్‌మీటర్‌కు నిర్ణిత మొత్తాన్ని చెల్లించేలా నిర్ణయం తీసుకుంటారా అనే విషయం తేలాల్సి ఉంది..కర్నూలు జిల్లాలో తుంగభద్ర నది ఉంది..ఈ నదికి అనుసంధానంగా పలు ఇసుక రీచ్‌లు కొనసాగుతున్నాయి.. అదే విధంగా జిల్లా మొత్తం మీద ఉన్న ఈ నదిలో నుంచి ఇసుకను తీయాల్సి ఉంది..ఈ నేపథ్యంలో ఈ నెల 8 నుంచి కూటమి పాలకులు సామాన్యులకు కూడా ఇసుకను అందుబాటులోకితీసుకురావడానికి పాలసీనని తయారు చేయాలని పలువురు కోరుతున్నారు..దీనిపై ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీల యజమానులు కూడాతమకు ఉపాధి దొరుకుతుందని సంబరం పడుతున్నారు..అందుకే ప్రభుత్వం త్వరగా ఇసుక పాలసీని తీసుకొచ్చి ముసుగు తొలగించాలనికూలీలు, భారీ వాహన యజమానులు, తాపీ మేస్త్రీలు, కాంట్రాక్టర్లు కోరుతునా న్నరు..

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**నందికొట్కూరు,జూలై 4,ప్రభాతవార్త:** నీట్ నెట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు,పేపర్ లీకేజిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఇచ్చిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ పిలుపు విజయ వంతమైంది. గురువారం ఉదయం నుండే విద్యార్థి సంఘాల నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించడంతో అన్ని విద్యా సంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఎం.శ్రీనివాసులు, రంగస్వామి, నవీన్, దక్షకుమార్, మద్దిస్వామి,హరివర్ధన్, జగదీష్ మాట్లాడుతూ మోదీ 3.0 ప్రభుత్వం అక్రమాలకు నిలయంగా కేరాఫ్ మారిందని,నీట్ పరీక్షల్లో 720 మార్కులకు 720 మార్కులు 67 మంది సాధించినట్లు హర్యానా లోని ఒకే కేంద్రంలో 6 మందికి 720 మార్కులు రావడం ఒక ప్రశ్నకు కరెక్ట్ అయితే నాలుగు మార్కులు రాంగ్ అయితే ఒక నెగిటివ్ మార్కు ఉంటుంది ఈ లెక్కల్లో 719,718మార్కులు రావడానికి అవకాశం లేదనిఅయితే నీట్ పరీక్షల్లో 719,718 మచ్చాయని అలాగే పరీక్షా సమయం తక్కువ వుందనే కారణంతో 1564 మందికి గ్రేస్ మార్కులు కలుపడం, సమయం ఎవరికి తక్కువ వుంది ఎవరికి ఎక్కువ ఉంది అనేది నిర్ధారించే పరిస్థితి ఎన్.టి.ఏ.కు లేదని వారు తెలిపారు. 24 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న నీట్ పరీక్షల్లో ఇలాంటి అవినీతి అక్రమాలపై దేశ ప్రధాని నరేంద్రమోడీ వెంటనే స్పందించి ఎన్.టి.ఏ.ను రద్దు చేయాలని, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, తహార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే.. సుధాకర్ అరెస్ట్..!

(మొదటి పేజీ తరువాయి ) :

తర్వాత ఆ వీడియోలలో చేసే విధంగా తనను చేసేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సంబంధిత కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా కేసు నమోదు చేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్లు 376(2)ఎన్, 376(3), 506, 6 రెడ్ విత్ 5(1) పోక్సో యాక్ట్ 2012 మేరకు అభియోగాలు నమోదు చేశాడు.

ఈ విషయంలో బాధితురాలు సుధాకర్ ఇంట్లో సెల్ఫోన్ కెమెరాను ఆన్ చేసి కనిపించకుండా పెట్టి సుధాకర్ వేధించే దృశ్యాలను రికార్డ్ చేసి పెట్టింది. ఆ వీడియోల ఆధారంగా ప్రస్తుతం కేసు నమోదు చేశారు. కేసు మేరకు సుధాకర్‌ను బుధవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సుధాకర్ అరెస్టు పట్ల ఆయన సానుభూతిపరులు ఇది ఒక కుట్ర అని మాట్లాడుతుండగా… మహిళా సంఘాలు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఒక మైనర్ బాలిక విషయంలో అంత క్రూరంగా వ్యవహరించడం క్షమించరాని నేరమంటున్నారు. అతనికి కఠిన శిక్షలు పడేలా కోర్టులు న్యాయస్థానాలు వ్యవహరించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా వైయస్సార్ సిపి పార్టీ మంచి మరో మాజీ ఎమ్మెల్యే కటకటాల పాలు కావడం గమనార్హం.

# మున్సిపాలిటీపై.. టైంబాంబ్..!

(మొదటి పేజీ తరువాయి ) :

మున్సిపాలిటీలో చైర్మన్ స్థానంలో ఉండాలని పట్టుబట్టి వైసీపీ సభ్యులను తమ వైపునకు తిప్పుకోవడంలో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. మున్సిపాలిటీలో మొత్తం 29 మంది కౌన్సిలర్లు ఉండగా ఎమ్మెల్యే ఓటుతో కలుపుకుని మరో 15 మంది కౌన్సిలర్ల మద్దతుతో తమ మద్దతుదారుడే చైర్మన్ కోసం ఒక వర్గం యత్నిస్తుండగా, వైసీపీ హయాంలో ఒక వెలుగు వెలిగిన చైర్మన్‌తో పాటు ఉన్న సభ్యులు మరోమారు తెదేపాలోనే మరో వర్గంలో చేరి మరోసారి మున్సిపాలిటీలో చక్రం తిప్పేందుకు వారి పనిలో వారు ఉన్నట్లు సమాచారం. నందికొట్కూరు పట్టణంలో ఎక్కడ చూసినా మున్సిపాలిటీ చైర్మన్ మార్పు, కౌన్సిలర్ల చేరికపైనే ముమ్మరంగా చర్చ కొనసాగుతుంది. 24గంటల్లో ఏ కౌన్సిలర్ ఎక్కడ ఉంటాడో, ఎవరికి మద్దతు ఇస్తాడో, ఎవరు చైర్మన్ అనేది తేలనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే తోగూరు అర్థర్, అదే పార్టీలోని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు రెండు వర్గాలుగా పోటీ పడ్డారు. ఒకే పార్టీలో ఉండి ప్రతి సందర్భంలో పోటీ పడ్డారు. అయితే ఇప్పుడు కూడా నందికొట్కూరు నియోజకవర్గంలో అదే సీన్ రిపీట్ కాబోతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పింగళి వెంకయ్య దొడ్డి కొమరయ్య అల్లూరి సీతారామరాజులకు ఘననివాళి

**బేతంచెర్ల, జూలై 4, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య, దొడ్డి కొమరయ్య, అల్లూరి సీతారామరాజులకు స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గురువారం వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులుగా పింగళి వెంకయ్య, దొడ్డి కొమరయ్యలు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని ప్రతిఒక్కరు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మన్యం ప్రజలతోపాటు సామాన్య ప్రజల కోసం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వారి స్ఫూర్తితో నేడు నెలకొన్న సమస్యల పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐఎఫ్, ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి మొహనరంగ జయంతి వేడుకలు

**బేతంచెర్ల, జూలై 4, ప్రభాతవార్త:** స్వర్గీయ వంగవీటి మొహనరంగ జయంతి వేడుకలను మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలంలోని బలిజ సంఘం ప్రతినిధులు స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు అలాగే చిన్న పిల్లల అనాథశ్రమం నందు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సాయంకాలం కొత్తబస్టాండ్ నుండి పాతబస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం వంగవీటి మొహనరంగ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పేదల పెన్నిధిగా ఎదగడాన్ని ఓర్చలేక దుండగులు 1986లో హత్య చేశారని వారన్నారు. పేదల కోసం మొహనరంగ తీసుకున్న సేవా స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ప్రతినిధులు వై.నారాయణ, కౌశిక్, నాగశేషుడు, మనిసాయి, మద్దిలేటి, కె.సుబ్బారెడ్డి, నాగమధు, నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులు, జి.కె.హరికృష్ణ, రామకృష్ణ, పలువురు బలిజ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి సీతారామారాజు జన్మదిన వేడుకలు

కోడుమూరు,జులై 4, ప్రభాతవార్త ః కోడుమూరు పట్టణంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం స్వాతంత్ర్య సమరయోదుడు,మన్యం వీరుడు,విప్లవ జ్యోతి అల్లూరి సీతారామారాజు 127వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఠాగూరు విద్యానికేతన్ పాఠశాలల్లో గౌరవ అధ్యక్షులు కందనోలు క్రిష్ణయ్య పాఠశాలల్లో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామారాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో విప్లవ వీరుడు చేసిన పోరాట పటిమలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఆ పోరాటంలో మన్యం ప్రజలను కూడా మమేకం చేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేందుకు పురిగొల్పి తెల్లదొరలకు ముచ్చమటలు పట్టించిన మన్యం దొర త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపక బృందం మురళీ తదతరులు పాల్గొన్నారు.

## నాసి రకం విత్తనాలను విక్రయిస్తే లైసన్స్ రద్దు చేస్తాం

**కోడుమూరు,జులై 4, ప్రభాతవార్త ః** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు నాసిరకం విత్తనాలను,బయో మందులను విక్రయిస్తే లైసన్స్ రద్దు చేస్తామని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలల్లో ఉండే సీడ్స్,పెస్టిసైడ్స్,ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఖాణాలల్లో ప్రతి రోజు వి క్రయించే వాటి వివరాలను డీలర్లు నమోదు చేయాలన్నారు. అంతేగాక రైతు తీసుకున్న సరుకుకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతుల అవసరాలను ఆసరాగ చేసుకొని విత్తనాలను,రసాయనక మందులను,ఎరువులను అధిక ధరలకు విక్రయించరాదని చెప్పారు. త్వరలో ప్రభుత్వం డీలర్స్ దుఖాణాలపై మానటరింగ్ చేసేందుకు ప్రత్యేక స్కాడ్స్‌ను ఏర్పాటు చేస్తుందని, ఆ టీమ్ ఆకస్మికంగా తనిఖీలు చేస్తుందని వివరించారు. అందుకే విత్తన డీలర్స్ రైతులను మోసగించే పనులకు దిగితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఇవో తస్లీమ్,రసూల్,డీలర్లు రామక్రిష్ణారెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,పరమేశ్వరరెడ్డి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి..వివేకనందుడు..

– గ్రంథాలయంలో వివేకనందుడికి నివాళ్లు..

**కోసిగి, జూలై 4, ప్రభాతవార్త :** నేటి సమాజంలో యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తూ యువతరాన్ని మంచి మార్గంలోకి నడిపించే స్ఫూర్తిగా వివేకనందుడు నిలిచాడని లైబ్రేరియన్ డొల్లయ్య అన్నారు.. స్వామి వివేకనందుడి వర్ధంతిని గ్రంథాలయంలో పాఠకుల మధ్య నిర్వహించారు..ముందుగా వివేకనందుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లలర్పించారు.. ఈ సందర్భంగా లైబ్రేరియన్ డొల్లయ్య మాట్లాడుతూ భారతదేశ ఘనతను వర్ణిస్తూ యువతకు స్ఫూర్తిగా చైతన్య దీప్తిగా బాసిల్లిన స్వామి వివేకనందుడు చిర స్మరణీయుడన్నారు.. వివేకనందుని విలక్షణ జీవనశైలి, విశిష్టమైన సేవలు నేటి యువతకు మార్గదర్శకం, ఆదర్శనీయం అని అన్నారు.. జాతీయ భావాన్ని ప్రతి ఎదలో ప్రతిధ్వనించేటట్లుగా ప్రచారం చేసి యావత్ జాతినంతా మేల్కొలిపినమహానీయుడు వివేకనందుడని కొనియాడారు..అనంతరం పాఠకులకు స్వామి వివేకనందుని సేవలను గురించి వివరించారు..

## ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

**బనగానపల్లె, జూలై 4, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని బనగానపల్లె అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి సూచించారు. గురువారం బనగానపల్లె పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయ ఆవరణంలో బీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు అమ్మకు వందనం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో కాలుష్యం పెరిగిపోయిందని దీన్ని తగ్గించేందుకు, వర్షాలు సకాలంలో కురవడానికి ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల బీజేపీ అధ్యక్షులు సిద్దమోని యాదగిరి, కోవెలకుంట్ల మండల అధ్యక్షులు రవితేజారెడ్డి మరియు బనగానపల్లె మండల ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక నిధుల వినియోగం ఎక్కడ

– సిపిఎం మండల కార్యదర్శి దావీదు

**కొలిమిగుండ్ల, జూలై 4, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ వారు సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాల అభివృద్ధికి వెచ్చించాల్సిన నిధులను కాగితాలకే పరిమితం చేశారని సిపిఎం మండల కార్యదర్శి దావీదు అరోపించారు. దత్తత గ్రామాల అభివృద్ధి కోసం సామాజిక నిధులు ఖర్చుచేయాల్సి ఉండగా ఖర్చును కేవలం కాగితాల్లో చూపిస్తు నిధులను అల్ట్రాటెక్ ఉద్యోగులు కాజేస్తున్నారని దావీదు ఆరోపించారు. దత్తత గ్రామాలైన అంకిరెడ్డిపల్లి, తుమ్మలపెంట, గొర్విమానిపల్లి, పెట్నికోట గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని విమర్శించారు. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని సామాజిక నిధులు సక్రమంగా ఖర్చుచేసేవిధంగా చూడాలని కోరారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా 77వ జయంతి

**అవుకు, జూలై 4, ప్రభాతవార్తః** అవుకు మండలంలోని కాపు బలిజ సంక్షేమ సేన అధ్వర్యంలో గురువారం ఘనంగా వంగవీటి మోహన్‌రంగా 77వ జయంతిని నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా బడుగు, బలహీనవర్గాలకు చేసిన మేలు అమోఘమని కొనియాడారు. యువత, వంగవీటి మోహన్‌రంగాను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగు జాడల్లోనడవాలని వారు తెలిపారు. కూటమి విజయంలో వంగవీటి మోహన్‌రంగా తనయుడు రాధకృష్ణ ప్రధాన పాత్ర పోషించారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా కాపు,బలిజ సంక్షేమ సేన అధ్యక్షులు దంతెల రమణ, బనగానపల్లె నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గుడిపాటి రామకృష్ణ, పోతుల మురళీ, యూత్ ప్రసిడెంట్ గుడిపాటి అరవింద్, గొడుగు నంది, ఆకుల వెంకటయ్య, హరి, మధు, రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నివారణకు బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలి

**బనగానపల్లె, జూలై 4, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ం పరిధిలోని బనగానపల్లె ఐదవ సచివాలయం నందు గురువారం 18 సంవత్సరాల నుండి 60 సంవత ్సరాలలోపు వయస్సు గలవారికి అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేయడం జరిగిందని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివశంకరుడు తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివశంకరుడు మాట్లాడుతూ అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల టీబీ జబ్బుకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్ రాకుండా నివారించవచ్చున్నారు. షుగర్ ఉన్నవారు, స్మోకింగ్ చేసేవారు, టీబీ మందులు వాడేవారు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. అదే విధంగా స్టాఫ్ డయేరియా కార్యక్రమం జూలై 1 నుండి 31వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతిసార సోకినా పిల్లలను గుర్తించి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. అతిసార సోకిన పిల్లల గురించి ఏఎన్ఎం, సూపర్‌వైజర్‌కు తెలియజేయాలన్నారు. అదే విధంగా గర్భవతులను పరీక్షించి వైద్యపరీక్షలు జరిపి వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ అయ్యమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఏఎన్ఎం గ్రేషమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## దుకాణాదారులు బకాయిలు త్వరగా చెల్లించాలి

**కర్నూలు మున్సిపల్, జూలై 4, ప్రభాతవార్తః** మున్సిపల్ దుకాణాదారులు తమ బకాయిలు వెంటనే చెల్లించాలని కమిషనరు బార్గవ్‌తేజ గురువారం తెలిపారు. గురువారం ఆయన నగర పాలక రెవిన్యూ అధికారులతో స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. రూ.27,52,234 లక్షల బకాయిలు రాబట్టడం జరిగిందని కమిషనరు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఇంకాకొనసాగుతుందని దుకాణాదారులు బకాయిలు చెల్లించడం అలస్యం అయితే జరిమాన పెరుగుతూనే ఉంటుందనా న్నరు. బకాయిలు చెల్లించడం విఫలమయితే షాపులు సీజ్‌చేసి కోర్టు ద్వారా జరిమానాతో సహా వసూలు చేయడం జరుగుతుందనా న్నరు. కావునా దుకాణాదారులు తక్షణమే బకాయిలు చెల్లించాలని కమిషనరు కోరారు.

## పొలం తగాదాల్లో ఇరువర్గాలకు గాయాలు





**నందవరం, జూలై 4, ప్రభాతవార్తః** పొలం తగాదాలలో రెడ్డి, కురువ సామాజిక వర్గాలు ఘర్షణలకు దిగి ఒకరికొకరు మారణాయుధాలతో, ఇనుపరాడ్లతో, కట్టెలతో బాధుకొని గాయాలపాలయ్యారు. స్థానిక ఎస్ఐ తిమ ్మయ్య తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని జోహరాపురంగ్రామంలో గత రెండు సంవత ్సరాల నుండి ఇరువర్గాలకు పొలం తగాదాలు ఉన్నాయన్నారు. ఇరువురిపై గతంలో కేసులుకూడ నమోదుచేశామన్నారు. అయితే గురువారం ఉదయం గంగవరంపరిధిలోని సర్వేనం.6బి విస్తీర్ణం 60 సెంట్ల పొలానికి ఇరువురికి మాట మాట పెరిగి కట్టెలతో మారణాయుదాలతో భారీగా కొట్టుకున్నారని గాయాలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు ఒకరిపై ఒకరు చేశారన్నారు. మొదటి ఫిర్యాధి జోహరాపురం గ్రామానికి చెందిన కురువ నాగరాజు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం 85/2024లో హనుమంతురెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, బాలరెడ్డి, చిన్నభీమ్‌రెడ్డి, రాఘురెడ్డి,చంద్రశేకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీదేవమ్మ,రామేశ్వరమ్మ, రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి లపై 191 (3),329,(3), 118, 115,(2), 351-6/డబ్ల్యు 190 బిఎన్ఎస్ సెక్షన్‌ల ప్రకారం పై ముద్దాయిలపై కేసు నమోదు చేశారు. రెండవ ఫిర్యాది జోహరాపురంగ్రామానికి చెందిన కొత్తపల్లి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైంనం.86/2024లో కురువ నాగేంద్ర, కురువ ఆంజనేయులు, కురువ గోకారి, కురువ ఎర్ర నరసింహులు, కురువ కొత్తింటి రాముడు,కురువ మల్లేష్, కురువ పరమేష్, కురువ నాగరాజు, కురువ శంకరప్ప, కురువ రాములమ్మ,కురువ సరస్వతి, కురువ అడివప్ప, కురువ శివ, కురువ గోవర్ధన్,కురువ నాగరాజు భార్య,కురువ మల్లేష్ భార్య, కురువ నాగేంద్ర భార్యలపై 191(3), 118, 115 (2), 351-ఆర్/ డబ్ల్యు 190 బిఎన్ఎస్ యాక్టు సెక్షన్స్‌పై కేసు నమోదు చేశారు. గాయాలు అయిన కొందరు ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల నందు మరికొందరు ప్రైవేట్ అమిలీయా వైద్యశాల నందు చికిత్సపొందుతున్నారని వారి వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై క్రైం నంబర్లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నామని ఎస్ఐ వెల్లడించారు.

## జగన్‌మోహన్‌రెడ్డి ఇకనైనా మారకపోతే సింగిల్ డిజిట్ కూడ రాదు

**కర్నూలు హాస్పిటల్, జూలై 4, ప్రభాతవార్తః** జగన్‌మోహన్‌రెడ్డి మీరేం మాట్లాడుతున్నారో మీకే అర్థమవుతుందా కోపం వచ్చి ఈవిఎం పగలగొట్టారా? ఒక వేళ నిజంగా అన్యాయం జరిగివుంటే అక్కడ పోలీస్ సిబ్బంది లేరా? ఆర్వో లేరా ఇవన్నిఅలోచించకుండా కోపమొచ్చి ఈవిఎం పగలగొటె ్టస్తే దాన్నిమీరు సమర్థిసా _రా అంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించారు. ఈసందర్బంగా నంద్యాల నాగేంద్ర మాట్లాడుతూ మిడిమిడి జ్ఞానంతో మితిమీరిన హెచ్చులకి పోయినందుకే 11 సీట్లకే పరిమితం చేశారు ప్రజలు. ఇకనైనా మంచిగా మారకపోతే ఈసారి సింగిల్ డిజిట్‌నే కట్టబెట్టడానికి సిద్ధం ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## హైకోర్టు ఏజీపీగా నియమితులైన చాగలమర్రి మండల వాసి

**చాగలమర్రి, జూలై 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏజీపీగా నియమితులైన నంద్యాల జిల్లా వాసి శ్రీ నేరెళ్ల రవితేజ సొంత గ్రామం చాగలమర్రి మండలంలోని చింతలచెరువు గ్రామం. ఈయన ప్రాథమిక విద్య చాగలమర్రిలోని మాంటిస్సోరి హైస్కూల్, ఇంటర్మీడియేట్ విద్య కర్నూలులోని నారాయణ కళాశాలలో, లా డిగ్రీ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ, ఎల్ఎల్ఎం(రాజ్యాంగం) ఉస్మానియా యూనివర్శిటీ, పీజీ కోర్సు నల్సర్‌లో చేయడం జరిగింది. ఈయన 2015లో ఏపీ బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. హైదరాబాద్ ట్రయల్ కోర్టులో, హైకోర్టులో ప్రాక్టీస్ చేసూ _ రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తు వస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈయన నైపుణ్యాన్ని గుర్తించి ఏజీపీగా ప్రభుత్వం నియమించడం జరిగింది. వీరి సొంత స్వగ్రామం నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చింతలచెరువు గ్రామం. రవితేజ తండ్రి లాయర్ వృత్తిలో ఉంటూ కొంత కాలం చాగలమర్రిలోను తరువాత ఆళ్లగడ్డలోను స్థిరపడడం జరిగింది. వీరి మునియబ్బా నేరెళ్ల యథార్థుడు స్వాతంత్ర్య సమరయోధుడు. అప్పట్లో సుభాష్ చంద్రబోస్ ఏర్పాటుచేసిన ఆజాద్ హిందుఫౌజ్‌లో కర్నూలు జిల్లా నుంచి చేరిన మొట్టమొదటి దేశభక్తుడు. రవితేజ అబ్బ నేవీ ఆఫీసర్‌గా పనిచేశారు. తండ్రి చంద్రశేఖర్ ప్రస్తుతం న్యాయవాదిగా ఆళ్లగడ్డ కోర్టులో పనిచేస్తున్నారు. వివిధ సోషల్ ఆర్గనైజేషన్లకు లీగల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబం మొదటి నుంచి ప్రజల కోసం ఉపయోగపడిన కుటుంబంగా జిల్లాలో గుర్తింపు ఉంది. ఏజీపీగా నియమితులైన నేరెళ్ల రవితేజను పలువురు మండల నాయకులు, గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## వర్షం కోసం పూజలు

**పాములపాడు, జూలై 4, ప్రభాతవార్తః** వర్షం కురువాలని ఎర్రగూడూరు గ్రామానికి చెందిన మహిళలు ఊరూరా తిరుగుతూ పూజలు చేస్తున్నారు. పూర్వం రోజుల్లో ఒక కర్రకు వేపాకు కట్టి కప్పను వ్రేలాడదీసి వాటిపై నీరుపోసి ఇంటింటికి తిరిగితే వర్షం కురుస్తుందని ఓ నమ్మకం. ప్రస్తుతం కూడ అదేవిధంగానే ఇద్దరు మహిళలు గురువారం వేంపెంట గ్రామంలో వర్షం కురువాలని సమస్థలోకం సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ధాన్యం సేకరించి ప్రతే ్యక పూజలు నిర్వహించారు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

: టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి

**మాధవరం(మంత్రాలయం),జూలై 4,ప్రభాతవార్త:** వివిధ సమస్యల పరిష్కారానికి సచివాలయాలకు విచ్చేసే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని సచివాలయ ఉద్యోగులు రాఘవేంద్రరెడ్డిని మాధవరంలోని టిడిపి కార్యాలయంలో పూలమాల,దుశ్శాలువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడేమన విధులకు న్యాయం చేసిన వారమవుతామన్నారు.సచివాలయ ఉద్యోగులపై ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రహదారి కష్టాలు తీరేదెన్నడో....

– రోడ్డును బాగు చేయండి ఎమ్మెల్యే గారూ....– వేడుకుంటున్న ప్రజలు

**ఆదోనిలీగల్, జూలై04, ప్రభాతవార్త;** పట్టణంలో అధ్వానంగా మారిన రహదారుల్లో ప్రజల ప్రయాణం వర్ణణాతీతం. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలోని ప్రధాన రోడ్లు సైతం అస్తవ్యస్తంగా మారాయి. దీంతో ఆ మార్గాల్లో ప్రయాణించేందుకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇందుకు నిదర్శనం ప్రముఖ ఎస్‌కేడీ కాలనీలోని విజయలక్ష్మి నర్సింగ్ నుంచి రైల్వే ట్రాక్ వైపు వెళ్తున ప్రధాన రోడ్డే. ఈ రోడ్డు గుంతలు గుంతలుగా ఉంటూ పాదాచారులకు, వాహనదారులకు నరకయాతనగా మారింది. ఇదే మార్గంలో వెళ్తూ ఉంటే మహాత్మాగాంధీనగర్ వస్తుంది. ఇక్కడ ఎన్నో ఇళ్లు, ప్లాట్లు కోకొల్లలుగా వెలిశయి. ఇక్కడ ఓ ఉపాధ్యాయినీ ఇంటి ముందు రోడ్డుగుండా వెళ్లాలంటే నరకం చూడాల్సిందే. భారీ వాహనాలు ఇతరత్రా అన్ని కూడా ఈ రోడ్డుగుండా తిరగడంతో రోడ్డు అస్తవ్యస్తంగా మారి గుంతలు గుంతలుగా మారింది. నూతన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తక్షణమే స్పందించి ప్రధాన రోడ్డు నేరుగా ఉన్న ఈ రోడ్డును బాగు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

**గడివేముల, జూలై04, ప్రభాతవార్త;** గడివేములలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించారు. అనంతరం గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులకు బోధన చేయాలని, ప్రనాళికా ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలన్నారు. వర్క్ బుక్‌లను ఎప్పటికప్పుడు సరిదిద్దాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంట ఏపీఓఎస్ఎస్‌డీసీ లక్ష్మినారాయణ ఉన్నారు.

## వేద మంత్రోచ్చరణల నడుమ శ్రీనివాసుని శాంతి కళ్యాణం

– అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు

– శ్రీనివాసుని కళ్యాణోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

– గోవింద నామస్మరణతో మార్మోగిన బాలాజీ ఆలయం

**గడివేముల, జూలై04, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకల గూడూరు గ్రామ సమీపంలోని జిందాల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్మించిన బాలాజీ ఆలయంలో గురువారంనాడు కలియుగ వైకుంఠవాసుడు శ్రీ శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆగమ శాస్త్రవేద పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ కలిసి స్థాపన, అగ్నిప్రతిష్ట, సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీ శ్రీనివాసుడి శాంతి కళ్యాణం భక్తిశ్రద్ధలతో వేద మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించారు. మండలవ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు శ్రీనివాసుని కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిందాల్ యాజమాన్యం తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిందాల్ ప్లాంట్ హెడ్ నవనీన్‌చౌహాన్, సీఎఎస్ఆర్ హెడ్ రవి, సీఎస్ఆర్ భాస్కర్, విజయలక్ష్మి, సెక్యూరిటీ టీం రమణ, బాలకృష్ణ, పిఎస్ రాజు, జిందాల్ యాజమాన్యం, సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**ఆదోనిలీగల్, జూలై04, ప్రభాతవార్త;** బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కొలువుదీరిన ప్రభుత్వం బీసీలకు రక్షన చట్టం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చాడన్నారు. కావునా బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే బీసీలకు నామినేటెడ్ పదవుల్లో సముచి స్థానం కల్పించాలన్నారు. బీసీ హాస్టళ్లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉన్న వాటికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాని కోరారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ గౌరవ సలహాదారులు దేవిశెట్టి ప్రకాష్, తాలూకా గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, ఆదోని పట్టణ ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు, పట్టణ గౌరవ సలహాదారులు డాక్టర్ యు.సోమశేఖర్, కపటి వీరభద్ర, మల్లేశ్వరప్ప, ఎం.ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-చలానా ద్వారానే చెల్లించాలి ; ఎంవీఐ సిసిరాదీప్తి

**ఆదోనిటౌన్, జూలై04, ప్రభాతవార్త;** రవాణాశాఖలో ఆన్‌లైన్ డబ్బు చెల్లించాలంటే ఈ-చలానా డాట్ పరివాహన్ డాట్ జీవోవీ డాట్ ఇన్ ద్వారా చెల్లించాలని మోటార్ వెహిక ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) సిసిరాదీప్తి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గతంలో ఆన్‌లైన్ డబ్బు చెల్లించాలంటే ఓటీఎస్‌బీసీఆర్ ద్వారా చేసే వారన్నారు. ప్రస్తుతం ఈ-చలానా చేయడం ద్వారా భారతదేశంలో ఎక్కడైనా చెల్లించిన రశీదును చూపిస్తే సరిపోతుందన్నారు. ఈ-చలానా అనేది కేంద్రానికి చెందిందని, గతంలో రాష్ట్రానికి సంబంధించిందన్నారు. ఏదైనా వాహనాలపై కేసులు గానీ, సీజ్ చేసినా నేరుగా ఢిల్లీకి వెళ్తుందన్నారు. కేసులు, సీజ్ అయిన వాహనాలు మరలా రోడ్లపై తిరగాలంటే ఢిల్లీలోని రవాణాశాఖ అధికారులే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వాహనదారులు సదరు వెబ్‌సైట్‌లోకి లాగినన్‌అయ్యి ఆన్‌లైన్ పేమెంట్ చేయాలని సూచించారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

– నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి




**కర్నూలు విద్య, జూలై 4, ప్రభాతవార్తః** దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా కర్నూలు జిల్లాలో అన్ని విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగింది. గాయత్రి ఎస్టేట్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబిర్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పిడిఎస్ఓ జిల్లా నాయకులు తిరుమలేష్‌లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ జరిగిందని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మేధావులు, ప్రజాసంఘాల నాయకులు రోడ్ల మీదకు వచ్చి అందోళన కార్యక్రమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం చాల మౌనంగా పట్టి పట్టనట్లు వుండడం విదా ్యర్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే అనా న్నరు. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఎన్టియే సంస్థను రద్దుచేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని దేశవ్యాప్తంగా అన్నిరాజకీయ పార్టీలు పార్లమెంటులో చర్చించాలని అడుగుతుంటే ప్రతిపక్షాల గొంతును హరిస్తున్నారని, ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోధీ నీట్ పేపర్ లీక్‌కు కారకులైన వారిని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజ్‌కు బాధ్యత వహిస్తు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ రాజీనామా చేయాలన్నారు. ఈకార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి అమర్, ఏఎస్ఎఫ్ నగర నాయకులు శరత్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ ఎన్‌టిఏ నెట్‌ను వెంటనే రద్దు చేయాలి

**హొళగుంద,జూలై 4,ప్రభాతవార్త**

అసమర్థ ఎన్‌టిఏ నెట్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీరంగ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఎఐఎస్‌ఎఫ్ -ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో హొళగుంద మండలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నీట్ కోసం విద్యార్థులు ఏళ్ల పాటు చదువుతారని,నీట్ పేద విద్యార్థుల కోసం కాదు ఉన్నత వర్గాల కోసం అనే విధంగా కేంద్రప్రభుత్వం మారిందన్నారు. ఇలా అయితే పేద విద్యార్థులు నీట్‌పై నమ్మకాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇటీవలే నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్రప్రభుత్వం న్యాయం చేయాలని,పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవలే ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. టిఐఎస్‌ఎస్,ఐఐటి ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు నిర్బంధనాలు యూనివర్సిటీ వ్యక్తికరణ ప్రజాస్వామ్య అనచివేత చర్యలు ఆపాలన్నారు. పాఠశాలల మూసివేతను కేంద్రప్రభుత్వం ఆపాలన్నారు. కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో 65సార్లు పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయని దీనిపైన పార్లమెంట్‌లో ప్రధానమంత్రి మోడీ చర్చించి న్యాయం చేయాలని కోరారు. లీకేజీలతో విద్యార్థులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యమాలతో కేంద్రప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొచ్చి విద్యార్థులు నష్టపోకుండ విద్యార్థులకు అండగా ఉండి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల సహాయ కార్యదరి ్శ రాజేష్,ఏఐఎస్‌ఎఫ్ మండల ఉపాధ్యక్షులు అజయ్, మల్లయ్య, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజు,అజయ్,మంజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**-జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి**

**నందా ్యల, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధిః** స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ పాలకులతో విరోచిత పోరాటం చేసి అసువులు బాసిన మన్యంవీరుడు అల్లూరు సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు నడుచుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో గిరిజన సంక్షేమశాఖ అధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా అల్లూరి సీతారామారాజు చిత్రపటానికి జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో ఎ పద్మజలు పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈసందర్బంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ 27 సంవత ్సరాల వయసులోనే అన్నివిద్య, సముపార్జించి, వ్యక్తిగత సుఖం కోసం కాకుండా సా ్వతంత్ర ్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహానీయుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. అనాడు ప్రజలు పడుతున్నకష్టాలను చూసి ప్రజల విముక్తికోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న ధైర్యశాలి భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. 75 సంవత ్సరాల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆంద్రరాష్ట్రం నుండి అల్లూరి సీతారామారాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్వాతంత్ర్య సాధనకోసం చేసిన పోరాటాల డాక్యుమెంటరీ చిత్రీకరణ చేసి భావితరాలకు తెలియజేసే విధంగా చేయడం జరిగిందన్నారు.మన్యం ప్రాంతాల్లో అక్కడి నివాసితులను దుర అలవాట్లకు దూరం చేసి వారందరిని ఒకతాటికి తీసుకువచ్చి యుద్ధ నైపుణ్యంలో శిక్షణ నేరి ్పంచి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడ గడలాండించి తీసుకువచ్చారన్నారు. అతితక్కువ వనరులు ఉన్నప ్పటికి ఆత్మస్థైర్యంతో బ్రిటీష్ పాలకులతో పోట్లాడిన మహానీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ బాలాజీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్



**గడివేముల, జూలై04, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలో జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్మించిన జిందాల్ బాలాజీ ఆలయంలో గురువారంనాడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిందాల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించి బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మండల కన్వీనర్ వెంట ఐటీడీపీ షఫీ, బూజునూరు కె.బి.మల్లికార్జున, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## హైకోర్టు ఏజిపిగా చింతలచెరువు నివాసి

**నంద్యాల, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్రంలలో ఎజిపిగా చింతల చెరువు నివాసికి అరుదైన అవకాశము దక్కింది. వివరాలెకెఇ వెళ్లితే నంద్యాల జిల్లా అళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమ్రరి వద్ద ఉన్న చింతల చెరువు నివాసి అయినవీరి మునే అబ్బ నెరేళ్ల యదారక్థుడు స్వాతంత్ర సమరయోదులు మరియు సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసిన అజాద్ హింద్ ఫౌజ్‌లో కర్నూలు జిల్లా నుండి మొదట చేరిని దేశభక్తుడు వీరి అబ్బ నావీ అఫీసరుగా చేశారు. వీరి తండ్రి నేరేళ్ల చంద్రశేఖరు ప్రస్తుతము సీనియర్ న్యావాదిగా అళ్లగడ్డ కోర్టులో ప్రాక్టిస్ చేస్తూ వివిద సోషియల్ అర్గనైజర్‌లకు లీగల ఓ అడ్వైజర్గ ఉన్నారు. నెరేళ్ల ఎస్వీరవితేజకు ఎపి హైకోర్టులో ఎపిజిగా అవకాశము దక్కింది. రవితేజ చింతలచెరువు నివాసి కావడముతో ప్రాదిమిక విద్య చాగలమ్రరి హైస్కూలు విద్య మాటేస్సోరి ఇంటర్‌మీడియట్ విద్య కర్నూలు నారాయణ కాలేజిలో లా డిగ్రీ ఉస్మానియా యూనివర్శిటీ మరియు ఇతర పిజికోర్సులు నల్సార్‌లో చేయడము జరిగింది. 10-9-2015న ఎపి బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారు. హైదరాబాదుట్రయల్ కోర్టులో మరియు హైకోర్టులల్లో మిరియు హైకోర్టులో ప్రాక్టిస్ చేస్తూ రాష్ట్ర విభజన తరువాత అంద్రప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టిస్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అయన నైపుణ్యమునేఉ గుర్తించి హైకోర్టు ఎజి అయనను ఎపిజిగా అపాయింట చేయడము జరిగింది.

## క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తాం



**నంద్యాల, హస్పటల్, జూలై 4,ప్రభాతవార్త**

నంద్యాల నియోజక వర ్గంలో క్రైస్తవులకు అండగా ఉండి వారి సమస్యల పరిసా ్కరముగా కృషి చేస్తామని రాష్ట్ర మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి కుమారుడు రాష్ట్ర తెలుగు దేశం పార్టి కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ చేప్పారు. గురువారము ఇండియన్ క్రిస్టయన్‌డే సందర్భముగా నంద్యాల పట్ణణంలో క్రైస్తవ జేఏసి అద్వర్యంలో దళిత క్రైస్తవ, ముస్లీల సమావేశము నిర్వహించారు. ఇందులో మంత్రి కుమారుడ రాష్ట్ర కార్యదర్శి యన్‌యండి పిరోజ్ పాల్గొనా ్నరు.ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నారాయంద్రబాబునాయుడు మా తంద్ర ఇఫరూక్‌కు గొప్ప ప్రాదాన్యతనిస్తూ రాాస్ట న్యాయవాఖ, ముస్లీమైనార్టి సంక్షేమ శాఖ మంత్రిగా బాద్యతలు అప్పగించారు. నంద్యాల పట్టణ ముస్లీం మైనార్టిలకు క్రిష్టియన మైనార్టిలకు అండగా ఉంటూ గతంలో ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేశాం నంద్యాల ప్రజలు నాన్నను ప్రేమించిగొప్ప అవకాశము అందించారు. కచ్చితంగా యన్‌య ండి ఫరూక్ సహకారములో నంద్యాల పట్టణాన్ని అబివృద్ధి లోకిని నడిపాస్తామన్నారు.పాస్టర్ల గౌరవ వేతనము కొనసాగింపు, పాస్టర ్కు ఇండ్ల స్థలాలు స్వవాన వాటిక స్థలాలు క్రిష్టనర్ కమ్యునిటి హాల్ నిర్మాణము విషచయంలో తప్పనక సహాయం చేస్తామని ఫిరోజ్ చేప్పారు. డియండబ్యు సునీల్‌కన్నా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలు మైనార్టిలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాయని చెప్పారు ఈకార్యక్రములో క్రిష్టయన్ జేఏజి కమిటి ప్రసిడెంట్ డాక్టరు మణిరాజు, బాస్కరు లింగవ వ్యవస్తాపకులు రవికుమారు, జాయింట్ సెక్రటరీ రాజన్‌కమిటి మెంబరు దైవసేవకులు మాజీ కౌన్సిలరు టిడిపి పార్టిలీడరు ముస్లీం జేఏసి మరియు అల్‌మీవా గౌరవాద్యక్షులు ఇమ్రాన్ అంబులెన ్స మున్నీరు టిడిపి క్రిష్టయన్ సెల్‌స్టేట్ ప్రిడెంట ఈటిస్వామిదాసు,లు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఆదోని జడ్జి

**మంత్రాలయం,జూలై 4,ప్రభాతవార్త:**



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఆదోని జడ్జి పిజె సుధ హరితేజ గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వ దించారు .వీరివెంట ఎస్‌ఐ గోపినాథ్ తదితరులు ఉన్నారు.

## ఆస్పరిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆస్పరి,జూలై 4,ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా ఆస్పరిలో మండలంలో అన్ని విద్యాసంస్థలు బంద్ చేయించి విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఏఐఎస్‌ఎఫ్,ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శులు మసాల రవి,ఈశ్వర్‌లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ జరిగిందని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,మేధావులు,ప్రజాసంఘాల నాయకులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం చాలా మౌనంగా పట్టీపట్టనట్టు ఉండడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేయడమేనని వారన్నారు. కాబట్టి నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ తిరిగి నిర్వహించాలని నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్రప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్‌కు భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో చర్చ జరగాలని అడుగుతుంటే ప్రతిపక్షాల గొంతును హరిస్తున్నారని ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోడీ నీట్ పేపర్ లీకేజ్‌కు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల నాయకులు వారి హక్కుల కోసం ఆందోళన చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్,ఎస్‌ఎప్‌ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై04,ప్రభాతవార్త :**

శ్రీశైలందేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న వైద్యశాలకు మందులను విరాళంగా హైదరబాధ్ వాస ్తవ్యులు ఎక్సెల్లా కంపెనీ చైర్మన్ అరవింద్ మరియు వనమాల వేణు పలు రకాల మందులను విరాళంగా అందజేసారు.ఈ మేరకు దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న అపోలో వైద్యులు శశిధర్‌రావు,కిషన్‌లకు ఈ మందులను అందజేసారు.కాగా జ్వరం, జలుబు,ఒళ్లునొప్పులు, కాళ్లనొప్పులు,గుండె సంబందిత మందులు అవసరమైన ఔషధాలను వీరు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.2లక్షల విలువ గల మందులను ఉచితంగా అందజేయడం జరిగిందని దాత తెలిపారు.కాగా తాము అందించిన మందులు దేవస్థానం సిబ్బందికి,స్థానిక ప్రజలకు,భక్తులకు ఈఓ ఆద్వర్యంలో ఉచితంగా మందులు పంపిణి జరగడం తమకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా తాను శ్రీస్వామిఅమ్మవార్లకు భక్తునిగా,సేవకునిగా ఉండడం తమకు ఎంతో తృప్తిని ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

## బిసి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి సహకరించండి

**దేవనకొండ,జూలై 4,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బిసి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి సహకరించాలని మాజీ ఎంపిటిసి సభ్యులు ఎం నరసరావు,ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్‌లు డిమాండ్ చేశారు. గురువారం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏఎస్‌డబ్ల్యూఓను దేవనకొండ సచివాలయంలో కలిసి విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేవనకొండ నందు బిసి బాలుర వసతి గృహం,తెర్నేకల్ నందు ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం నందు గల దేవనకొండ మండలం నిత్యం కరువు కాటకాలతో ప్రజలు వలసలు వెళుతున్న నేపథ్యం అందరికి తెలిసిన విషయమే కావున తల్లిదండ్రులు వలసలు వెళుతున్న సమయంలో విద్యార్థులను కూడా చదువులు మాన్పించి వారి వెంట సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతుందన్నారు. దీనంతటికి కారణంగా దేవనకొండ మండల కేంద్రంలో విద్యార్థులు చదువుకునేందుకు సరైన హాస్టల్ వసతి లేకపోవడమే కారణంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలు ఉన్నాయన్నారు. గతంలో అనేకమార్లు కమ్యూనిస్టు పార్టీ,విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ అధికారులు,నాయకులలో చలనం రాలేదన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఏఎస్‌డబ్ల్యూఓకు విన్నవించారు. అనంతరం ఏఎస్‌డబ్ల్యూఓ మాట్లాడుతూ ఇక్కడ హాస్టల్ వసతి లేకపోవడం గతంలో కూడా మా దృష్టికి వచ్చిందని కావున సత్వరమే బిసి వెల్ఫేర్ ఆఫీసర్,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దేవనకొండలో హాస్టల్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ నాయకులు కోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**నందికొట్కూరు,జూలై 4,ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.బి.పరిమళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చరిత్ర శాఖ అధ్యాపకులు డా.వి.చిట్టెమ్మతెలుగుశాఖ అధ్యాపకులు డా.ఎం.మనోవూర్, గోవిందరాజులు మాట్లాడుతు అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని అందరూ స్మరించుకోవవాలని,ఆయన చేసిన త్యాగానికి ప్రతిఫలంగా పట్టణాలలో ఆయన విగ్రహాలను చేయాలని అలాగే మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సీతారామరాజు జీవిత చరిత్ర వీడియో ద్వారాఆ విద్యార్థులకు చూపించి వారిలో స్ఫూర్థికలిగించారు.

## భూసర్వేలో అవకతవకలు..!

**- న్యాయం జరగలేదని రైతులు..**

**ఆస్పరి,జూలై 4,ప్రభాతవార్త :** గతంలో జరిగిన భూసర్వేలో ఎన్నో అవకతవకలు జరిగాయని ఇందులో రైతులకు ఒకరి పొలాలు ఒకరికి ఎక్కించి సంబంధిత అధికారులు రైతులకు తీవ్ర అన్యాయం చేశారని కారుమంచి గ్రామానికి చెందిన శివానంద ఆరోపించారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భూసర్వే పేరుతో అధికారులు డబ్బులు ఇప్పించుకుని పని చేస్తామని ఇంతవరకు ఏ పని చేయలేదన్నారు. ఈ భూసర్వేలో ఒకరి సర్వేనంబర్లు ఇంకొకరి పేర్లపై ఎక్కించారన్నారు. తీరా సంబంధిత అధికారులను అడిగితే ఈరోజు చేస్తాం..రేపు చేస్తాం..అంటూ కాలయాపన చేశారన్నారు. కారుమంచి గ్రామానికి చెందిన భూసర్వేను తక్షణమే పరిష్కరించకపోతే ఈ నెల 23వ తేదీ స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షకు అనుమతి ఇవ్వాల్సిందిగా స్థానిక సిఐ హనుమంతప్పను కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో రైతులు జోగి రంగప్ప,హరిజన శ్రీరాములు,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

**కర్నూలు మున్సిపల్, జూలై 4, ప్రభాతవార్తః**

రాష్ట్రస్థాయి రైతు సంఘం శిక్షణా తరగతులు ఈనెల 29,30,31 తేదిల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరగనున్నాయి. ఈ శిక్షణా తరగతులకు 26 జిల్లాల నుండి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నారని శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలై నెలరోజులు అయినా వ్యవసాయంలో రైతులకు ఇవ్వాల్సిన అనేక రకాల సబ్సిడీలు, పంట రుణాలు స క్రమంగా అందడం లేదని వ్యవసాయం గిట్టుబాటు రైతులు వ్యవసాయానికే దూరమై ఇతర వృత్తులను చూసుకుంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయరంగాన్ని పరిరక్షించి దేశాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో రైతు సంఘం శిక్షణా తరగతులు మదనపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26 జిల్లాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొంటారన్నారు. నిష్ణాతులైన వ్యవసాయ అధికారులు, నిపుణులు శాస్త్రవేత్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు రావాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ బ్యాంకుల్లో రైతులకు ఇవ్వాల్సిన రుణాలు, నీటి పారుదల సౌకర్యాలు, ప్రాజెక్టుల నిర్మాణం తదితర విషయాలపై కూడ నిపుణులు రైతుసంఘం కార్యకర్తలకు బోధిస్తారు.ఈశిక్షణ తరగతుల్లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు, రైతు సంఘం జాతీయ నాయకులు పాల్గొంటారని తెలియజేశారు.

## ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ సరఫరా

**-ఉత్తర్వులు జారీచేసిన సమగ్ర శిక్షా డైరెక్టరు**

**నంద్యాల విద్య, జూలై 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ ఈ ఏడాది నుంచే సరఫరా చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రతే ్యక ఉత్తర్వులు ఆర్సినం.ఎస్ఎస్/16021/19/24 మేరకు జారీచేశారు. దీని ప్రకారం ఇంటర్మీడియట్ చదివే ప్రతి విద్యార్థికి నోట్ బుక్కులు, బ్యాగులు సరఫరా చేయనున్నారు. ప్రతి విద్యార్థికి పెద్ద బ్యాగ్, 200 పేజీల 12 నోట్ పుస్తకాలు అందజేయనున్నారు. పాఠశాలలకు అనుబంధంగా ఉన్న ఇంటర్మీడియట్ చదివి కెజిబివి పాఠశాలలకు, మోడల్ స్కూల్స్, హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు కూడ ఈకిట్‌లను పంపిణి చేయనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని చదువులో రాణించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అందరు ప్రిన్సిపాల్స్ చర్యలు చేపట్టాలన్నారు. 1 నుంచి 10వ తరగతి వరక ఇదివరకు సరఫరా చేయబడిన డ్యామేజ్ నోట్ బుక్కులను, రీప్లేస్‌కు అవకాశం కల్పిస్తు అదేశాలు జారీ అయ్యాయి.

## తెల్లదొరలకు సింహస్వప్నం అల్లూరి సీతారామరాజు :కైలాష్ నాయక్



**కర్నూలు జూలై 4,ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అధ్యక్షతన జిల్లా అధికార యంత్రాంగం సమక్షంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నందనపల్లె,సుగాలి తాండ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విప్లవ యోధుడు మన్యం వీరుడు అయిన అల్లూరి సీతారామరాజు దేశం కోసం తన జాతి కోసం ఆనాడు ఏ విధంగా అయితే బ్రిటీష్ వారితో పోరాడాడో అదే పోరాట స్ఫూర్తిని అలవరచుకుని నేటి యువత కూడా ఆయన ఆశయ సాధన కోసం గిరిజన జాతి సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగరాజునాయక్,శంకర్ నాయక్,యోగేష్ నాయక్,రామానుజులు నాయక్,రాగిరిచంద్రప్ప,ఎరుకల రాజు,ఉద్యోగ సంఘం నేనావత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆదోని,జూలై 4,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా గురువారం ఆదోని పట్టణంలో అన్ని విద్యాసంస్థలు చేపట్టిన బంద్ విజయవంతమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి,పిడియుఎస్ జిల్లా అధ్యక్షుడు అఖండ,పిడిఎస్‌ఓ డివిజన్ అధ్యక్షుడు శివ,పిడియుఎస్ జిల్లా కోశాధికారి సోమశేఖర్,డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్,బిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వినర్ రమేష్,ఆర్‌పిఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి బాలులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ జరిగిందని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,మేధావులు,ప్రజాసంఘాల నాయకుడు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే కేంద్రప్రభుత్వం మాత్రం చాలా మౌనంగా పట్టీపట్టనట్లు ఉండడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేయడమేనని వారన్నారు. కాబట్టి నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ తిరిగి నిర్వహించాలని అలాగే నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్రప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలని అలాగే నీట్ పేపర్ లీకేజీకి భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో చర్చ జరగాలని అడుగుతుంటే ప్రతిపక్షాల గొంతును హరిస్తున్నారని కాబట్టి ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోడీ నీట్ పేపర్ లీకేజ్‌కు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాల నాయకులు వారి హక్కుల కోసం ఆందోళన చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేసి పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షుడు శశిధర్,నాగరాజు,సూరి,గణేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆలూరు,జూలై 4,ప్రభాతవార్త**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో గురువారం చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ,ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గోవర్ధన్,పిడిఎస్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం తప్పనిసరిగా నీట్ విధానాన్ని తొలగించాలన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి విద్యావ్యవస్థ పూర్తిగా నాశనం అవుతుందని నూతన జాతీయ విద్యావిధానం పేరుతో పాఠశాలల మూసివేతను తీసుకురావడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే జాతీయ విద్యాసమితి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పరీక్షలను రాష్ట్రాలకు అప్పజెప్పాలని అలాగే నీట్‌పైన సమగ్ర విచారణ జరిపించి ఎన్‌టిఏని రద్దు చేయాలని,నీట్‌ని రద్దు చేసి అక్రమాలకు పాల్పడినటువంటి వారి మీద కఠిన చర్యలు చేపట్టాలని వీటన్నింటికీ భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. వీటి మీద రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థి లోకాన్ని,విద్యావ్యవస్థను నాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని రాష్ట్రాలకు ఉన్న స్వేచ్ఛని కూడా కేంద్ర విద్యావ్యవస్థ నాశనం చేస్తుందని తక్షణమే దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా స్పందించి వీటిమీద అసెంబ్లీలో చర్చించాలని అలాగే వారి ఎంపిలతో పార్లమెంట్‌లో కూడా చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మధు,అనుమేష్,వెంకటేష్ నాయక్,నరసింహ, ఎస్‌ఎఫ్‌ఐ మండల ఉపాధ్యక్షులు గిరి,మండల నాయకులు శివరాజ్,రవి,వినోద్,బసవ,శంకర్,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

**పత్తికొండ,జూలై 4,ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గురువారం స్థానిక ఎస్‌టియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశానికి ఎస్‌టియు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఎస్‌టియు రాష్ట్ర నాయకులు వెంపటి నారాయణ,సత్యనారాయణలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీతారామరాజు నేటి యువతకు ఆదర్శమన్నారు. గిరిజన హక్కులకై పోరాడటమే కాక స్వాతంత్ర్య పోరాటంలో చివరకు తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు. బ్రిటీష్ వారి గుండెల్లో గుబులు పుట్టించిన అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు మండల ప్రధాన కార్యదర్శి బలరాముడు,ఆర్థిక కార్యదర్శి మారుతి,ఎస్‌టియు నాయకులు బీరప్ప,చెన్న కేశవరావు,చంద్రశేఖర్‌రెడ్డి,కౌలుట్లయ్య,ఇక్బాల్ హుస్సేన్,రాఘవేంద్ర,సీసం గుంతల వెంకటేష్,మండ్ల వెంకటేశ్వర్లు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో :** ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నందు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నియోజకవర్గ అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య హాజరై అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు ఘననివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్,జిల్లా కార్యదర్శి కారుమంచి,సిపిఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి భీమలింగప్ప,ఏఐటియుసి నాయకులు నెట్టేకల్,యువజన నాయకులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం - ఏఐఎస్‌ఎఫ్

**పగిడ్యాల, జూలై 4, ప్రభాతవార్త :** విద్యాస్థసంస్థల బంద్ విజయవంతమైనట్లు ఏఐఎస్‌ఎఫ్ నందికొట్కూరు డివిజన్ నాయకులు వినోద్ అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలోనీట్ పరీక్ష పేపర్ లీకేసికి కారకులైన వారిపై కంఠిన చర్యలు తీసుకోవాలనీ అసమర్థంగా పరీక్షలను నిర్వహిస్తున్నటెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏ ను రద్దు చేయాలనీ దీని బాధ్యత కేంద్ర విద్యాశాఖమంత్రి రాజీ నామా చేయాలనీ, పరీక్ష నిర్వహణ రాష్ట్రప్రభుత్వాలకు అప్పగించాలనీకోరుతూ జరిగే విద్యాసంస్థల బంద్‌కు గురువారం పిలుపు నిచ్చి బంద్ నిర్వహించారు. పగిడ్యాల మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ,ఏపి మోడల్‌స్కూల్ ప్రాతకోట, నెహ్రూనగర్ గ్రామాలోని జెడ్పీపాఠశాలలను మూయించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ నీట్ నెట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు పేపర్‌లీకేజీపై సిట్టింగ్ సుప్రీం కోర్టు జడ్జీతో విచారరన జరిపించాలనీ మాడీ 3.0ప్రభుత్వం అక్రమాలకు నిలయాంగా మారిందన్నారు. బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో పేపర్‌లీకేజీఅయినట్లు ఇప్పటికీ పోలీసులు నిర్ధారించారనీపేపర్ లీక్ చేసినట్లు ఎఉసన్డీఏ సిబ్బంది కూడా విచారణలో ఒప్పుకున్నట్లు ఉందనీ కాఉవన 24లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న నీట్ పరీక్షలో ఇలాంటి అవినీతి అక్రమాలు జరగడంపై నరేంద్రమోడీ వెంటనే స్పందించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న వైసిపి టిడిపి పార్టీలు నీట్ నెట్ పేపర్ లీకేఈ పై స ్పందించాలనీడిమాండ్ చేశారు. బంద్ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల నాయకులు నాగనశేషు, చందు, జాబర్‌బభాష, బాలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉపాధి వేతనాలు చెల్లించండి

**దేవనకొండ,జూలై 4,ప్రభాతవార్త :** గత వేసవిలో పనిచేసిన ఉపాధి హామీ వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ఈఓఆర్‌డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు నుంచి ఏడు వారాల ఉపాధి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఎర్రటి ఎండలో కష్టం చేసినా వేతనాలు ఇవ్వకుండ ప్రభుత్వం కూలీలను ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. పదేపదే వేతనాలను పెండింగ్‌లో పెడుతూ వ్యవసాయ కూలీలను అర్థాకలితో చావండి అనే పద్దతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వెంటనే ఉపాధి వేతనాలు చెల్లించాలని వారు కోరారు. ప్రభుత్వం మారిన తర్వాత మండలంలో కొన్నిగ్రామాల్లో ఉపాధి హామీ పనులు పెట్టట్లేదని రాజకీయాలకు అతీతంగా కూలీల అవసరాల కోసం వలసలు నివారణ కోసం ఏర్పాటు చేయబడ్డ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం ఎవరూ చేయరాదని కోరారు. డిమాండ్ ఉన్న ప్రాంతంలో ఉపాధి పనులు కొనసాగించాలని అలాగే ప్రభుత్వం కూడా 200రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అశోక్,శ్రీనివాసులు,వీరేంద్ర, మురళీ, రాఘవేంద్ర,రామాంజనేయులు,మస్తాన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్ల పంపిణి

**వెలుగోడు,జూలై 4,ప్రభాతవార్త:** పట్టణంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ యం.పి.పి.అన్నారపు సీతమ్మ విద్యార్థులకు కిట్లను పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారపు శశిరెడ్డి, ఖలీల్‌ఖాన్, మాజీ సర్పంచ్ సలాం, ఎల్లా కృష్ణుడు, లాయర్ సిద్దిఖ్, మల్ల శంకర్‌రెడ్డి,సుఫియన్ తదితరులు పాల్గొన్నారు.

# అది నా శాఖ కాదంటే..నడవదు ఇక్కడ..!

**- అధికారులందరు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యం..: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోని,జూలై 4,ప్రభాతవార్త :** అధికారులు అది నా శాఖ కాదు అని పనులు చేయకుండ సాకులు చెబితే ఇక నుండి నడవదంటూ అధికారులు ప్రజలకు పనిచేయాల్సిన భాద్యత ఉంటుందని అందుకోసం అందరు పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సిల్వర్‌జూబ్లీ నందు గురువారం సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ముందుగా సచివాలయంలోని శాఖలకు సంబంధించిన అధికారులు విధులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయం అంటేనే ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు అందించడం అని సచివాలయ సిబ్బంది రాష్ట్రంలో 1లక్ష15వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామసభ నిర్వహించాలని గ్రామసభలో వచ్చిన సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చూడాలని గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని దేశానికి గ్రామాలు వెన్నముక అని అన్నారు. ఇకనుండి గ్రామాల్లో జరిగే ప్రతి గ్రామసభకు నేను హాజరవుతానని అన్నారు. అలాగే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు పోకుండ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించే విధంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు చూడాలని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ప్రధానోపాధ్యాయులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సచివాలయ సిబ్బంది కూడా ఖాళీ సమయంలో వాళ్లకు ఇష్టమైతే ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోదనలు భోదించవచ్చని అన్నారు. అందరు సహకరిస్తేనే ఆదోని అభివృద్ధి సాధ్యమని అన్నారు. అలాగే గ్రామ సచివాలయంలో తాగునీరు,మరుగుదొడ్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి సచివాలయ సిబ్బంది తీసుకొచ్చారు. దీంతో పంచాయతీరాజ్ ఏఈ మాలిక్‌ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు ఇంజనీరింగ్ ఏఈ అన్ని సచివాలయాల్లో వసతులు ఉన్నాయని చెప్పారు. పక్కనే ఉన్న సచివాలయ సిబ్బందిని అడిగితే చాలాచోట్ల నీరు,మరుగుదొడ్లు లేవని తెలిపారు. అబద్దాలు చెప్పకు ఉద్యోగస్తులకు ఇల్లు లాంటి సచివాలయంలో వసతులు లేకుంటే ఇక గ్రామాలు ఎలా అభివృద్ధి చేసుకోగలమని అందుకోసమే ముందుగా సచివాలయాల్లో నీరు,మరుగుదొడ్లను 40రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులు తమ విధులు నిర్వహిస్తున్న శాఖలే కాకుండ అన్ని శాఖలకు సంబంధించిన ప్రజల పనులు చేయాలని అలా అయితేనే ఆదోనిని అభివృద్ధి చేసిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజశేఖర్,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,హౌసింగ్ ఈఈ రవికుమార్,ఈఓఆర్‌డి నాగరాజు,మాజీ ఎంపిపి పంపాపతి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలపై కదలిన వైద్యశాఖ, మున్సిపల్ అధికారులు

**: వార్త కథనానికి స్పందన**
**: పదిరోజులకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు**
**: ఎస్పీ ఎజి, ఎబిఎం పాలెంలో విష జ్వరాలపై ఇంటింటి సర్వే**



**ఆత్మకూరు జూలై04,ప్రభాతవార్త:** విష జ్వరాలతో వనుకుతున్న ప్రజలు అనే శీర్షిక వార్త తెలుగు జాతీయ దినపత్రికలో గురువారం వెలువడిన కథనానికి నంద్యాల జిల్లా వైద్యాధికారులు, ఆత్మకూరు మున్సిపల్ అధికార యంత్రాంగం కదలి వచ్చారు. ఎస్పీజిపాలెం, ఎబిఎం పాలెంలో మంచం పట్టిన విష జ్వరాలతో వనుకుతున్న ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు సచివాలయ సిబ్బంది కనిపించడం లేదు. లేదు అనే వార్తకథానికి అధికారులు స్పందించి మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్, విష జ్వరాలపై ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పది సంవత్సరాల నుంచి ట్యాంకు శుభ్రం చేయని వైనం అనే విషయానికి మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్ తమ సిబ్బందితో పనులు చేపించేందుకు కసరత్తు ప్రారంభించారు. డ్రైనేజి కాల్వలు, కలుషితం అవుతున్న నీటిపై పైప్పులైన్‌ల లికేజిలపై అన్నింటిపై అధికారులు స్పందించి పనులు ప్రారంభించేందుకు సిద్ధమైయ్యారు. ముఖ్యంగా కూలీపనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దళిత వాడకాలనీలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఉచిత మెడికల్ క్యాంపులు ప్రతిరోజు సచివాలయ ఆరోగ్య సిబ్బందితో రక్తనమునాల సేకరణ వంటి పరీక్షలు కొనసాగిస్తామని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని రోగనివారణ వ్యాదులకు ప్రజలు దూరంగా ఉండే విదంగా తమ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్ర పరుచుకోవాలని తెలిపారు. ఏదైన జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే సంబందిత వైద్యులను సంప్రదించాలని నంద్యాల జిల్లా మెడికల్ అధికారి కాంతరావునాయక్ వివరించారు. డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వంటి విష జ్వరాల భారీన పడకుండా వేడిపదార్థలు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్ పౌడర్ పారిశుద్య పనులు చేపట్టడంతో ఎస్పీపి, ఎబిఎం పాలెంలో అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు పనిచేస్తున్నారని భరోసా కల్పించారు. వీరి వెంటా అర్బన్ హెల్త్ వైద్యాధికారిణి సాజిద, ఎంపిహెచ్ఈఓ లక్ష్మినారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా వైద్యాధికారి రమేష్, మునిస్సపల్ అధికారులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జీవన్‌కుమార్, ఏఈ షాహిర్‌బాష, శానిటేషన్ సెక్రటరి ఖాజామోద్దిన్, సచివాలయ సిబ్బంది హెమంత్, ఆరోగ్య సిబ్బంది సుజాత, బాలీశ్వరిబాయి, ఆశా కార్యకర్తలు జయమ్మ, సామక్క, నాగలక్ష్మిబాయి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన జాతీయ లంబాడి సంఘం నాయకులు



**కర్నూలు రూరల్,జూలై 4,ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ లంబాడీ సంఘం నాయకులు కర్నూలు మండల నందనపల్లె సుగాలి తాండ యోగేష్ నాయక్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషని మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందచేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో గిరిజనులు ఆర్థికంగా వెనుకబడ్డారని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజనులకు చేయూతనిచ్చి అలాగే ప్రతి నెలలో మూడవ శనివారం ఎస్‌సి,ఎస్‌టి గ్రీవెన్స్ నిర్వహించాలని కలెక్టర్ రంజిత్ భాషను కోరారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పలువురు లంబాడి నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన యోధుడు అల్లూరి

**- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**



**నంద్యాల క్రైం, జూలై 4, ప్రభాతవార్తః** స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారని 27 సంవత్సరాల వయసులోనే నిరుపేదల, నిరాశ్రయులైన అమాయకులైన అనుచరులతో, యుద్ధ పరికరాలతో బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి వారికి ముచ్చెమటలు పట్టించి వీరమరణం పొందిన అల్లూరు సీతారామరాజు అని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విప్లవ వీరుడు అల్లూరు సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నమఃసుమాంజలు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యచరిత్రలో అల్లూరు సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా మిగిలిపోయిందని తెలిపారు. 1897 జూలై 4న పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వద్ద ఉన్న పాండ్రంగి గ్రామంలో వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన వ్యక్తి అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి వీరమరణం పొందారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో అల్లూరి సీతారామారాజు పర్యటించిన ప్రదేశాలను బ్రిటీష్ వారి నిరంకుశ పాలనకు ఎదురొడ్డిస్వాతంత్ర్యఉద్యమంలో భాగంగా ఆయుధాల సమీకరణ కొరకు అల్లూరి సీతారామరాజు పోలీస్‌స్టేషన్‌ల్లో దాడిచేసిన ప్రదేశాలను తాను అక్కడి పనిచేసిన సమయంలో సంచరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, డిపిఓ అధికారులు నిజాముద్దీన్, ఖాదర్‌వలి, ఎస్పీ సిసి నాగరాజు, ఇన్‌స్పెక్టర్ రవీంధ్ర, సిఐలు చంద్రబాబు నాయుడు, రవీంద్ర, రిజర్వు ఇన్‌స్పెక్టరు శ్రీనివాసుల, నాగభూషణం, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం ఐటిడిఏ పిఓగా చెంచు గిరిజనుడికి అవకాశం దక్కేనా...?

**: హైద్రబాద్ యూనివర్సిటిలో అసిస్టేంట్ ప్రొపెసర్‌గా విధులు**
**: నల్లమల గిరిజనుల అభివృద్ధి చెందాలంటే చెంచు గిరిజన అధికారి**
**: ప్రకాశం జిల్లా వాసిగా గుర్తింపు పొందిన మాండ్లీ నాగరాజు**



**ఆత్మకూరు జూలై04,ప్రభాతవార్త:** శ్రీశైలం ఐటిడిఏ పిఓగా చెంచు గిరిజనునికి అవకాశం దక్కేనా అంటూ ఆ సామాజిక వర్గానికి చెందిన మాండ్లీ నాగరాజు అనే ప్రొపెసర్ శ్రీశైలం ఐడిటిఏ పిఓగా ప్రభుత్వ ఆదేశాలు జారిచేస్తే విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం గారపెంట గూడెంకు చెందిన గిరిజనుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్‌లో యూనివర్సిటిలో అసిస్టేంట్ ప్రొపెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. చెంచు జాతిలో అభివృద్ధి చెందాలంటే చెంచుల జీవన పరిస్థితి పైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా పిఓగా రావడం ఎంతో అదృష్టంగా బావించవచ్చు. చెంచు గిరిజనులందరు నల్లమల ప్రాంతంలో మాండ్లీ నాగరాజు వస్తే వారి జీవితాలలో మార్పు వచ్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు అవకాశం కల్పిస్తే శ్రీశైలం ఐటిడిఏలో ఓ గిరినులకు సముచిత స్థానం ఇచ్చిన్నట్లు ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి, నల్లమలలో నివశించే చెంచు గిరిజనులు రుణపడి ఉంటారు. మాండ్లీ నాగరాజుకు ఐటిడిఏ పిఓగా అవకాశం దక్కుతే రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసేందుకు నల్లమల చెంచులు సిద్దంగా ఉన్నారు.

# విద్యార్థుల సామార్థ్యాన్ని పెంచండి

**-పలు పాఠశాలలను డిఈఓ ఆకస్మిక తనిఖీ**



**నంద్యాల విద్య, జూలై 4, ప్రభాతవార్తః** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న శక్తులను వెలుపలికి తీసి వారిలోని సామార్థ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా విద్యాబోధన చేసి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని కడుమూరుప్రాథమి పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడివేముల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేవారు. కెజిబివి పాణ్యం కూడ పరిశీలించారు. విద్యార్థులను పుస్తకాలు తీసి పాఠ్యంశాలు చదించారు. తనిఖీలో భాగంగా విద్యప్రవేశం కార్యక్రమాన్ని తిలకించారు. స్టూడెంట్ కిట్స్, స్కూల్ ఇన్‌ప్రాస్ర క్షర్ గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందించాలని సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలలో రేషన్ బియ్యంపై రగడః** నంద్యాల జిల్లా కొలిమిగుండ్లమండలంలో రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ పాఠశాల గదుల్లో పెట్టొద్దని ఓ ఉపాధ్యాయుడు అన్నట్లు ఆ ఉపాధ్యాయున్ని ఆ నేత తిట్టినట్లు సోషల్ మీడియాలో వార్త హాల్‌చల్‌చేసోంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సింది.

# కౌలురైతుకలు విరివిరిగా రుణాలు ఇవ్వండి





**నంద్యాల, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలో సిసిఅర్సి కార్డులుమంజూరు చేసిన 22740 మంది కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి అదుకోవాలని జాయింట కలెక్టరు టి.రాహుల్‌కుమార్‌రెడ్డి బ్యాంకర్లకు సూచి ంచారు. గురువారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో జాయింట్ కల్కెరు అద్యక్షతన జిల్లా బ్యాంకర్ల సమావేశము జరిగింది. ఈసామవేషములో యుబిఐ డిప్యుటి రీజనల మేనేజరు సురేందర్‌గౌడు, రిజర్వుబా ్యవకు అఫ్ఇండియా జనరల్ మేనేజరుకె.రాజేష్‌మహాన నాబార్డు డిస్ట్రిక్ట్ డెలవలప్‌మెంటు మేనేజరు సుబ్బారెడ్డి, డిఅర్‌డిఎ మేనేజరు శ్రీదరరెడ్డి,లీడ డిస్ట్రిక్ ్ మేనేజరు రవీంద్రకుమారు, అదితరులు పాల్గొనా ్నరు. ఈసందర్భముగా వారిని ఉద్దేవించి జేసి మాట్లాడుతూ వ్యవసాయముపై అదారపడి జీవిస్తున్న రైతులందరికి పంట రుణాలు మంజూరు చేయడముతో పాటు జిల్లాఓని 22748 మంది కౌలు రైతులకు మరింత చేయూతనందించి పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించాదరు.అలాగే అర్ఓఎఫ్అర్ కింద పట్టాలు ఇచ్చిన రైతులకు రూడా రుణాలు అంద చేసి అదుకోవాలన్నారు. అదే విదముగా పాడిపరిశ్రమాబివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాదాన్యత ఇస్తోందని కావున ఈ రంగమునకు కూడా తగిన రుణాలు అందించాలని కోరారు ప్రభుత్వం నిరేద్ధశించిన లక్ష్యం మేరకు వ్యవసాయ వ్యవసాయ అనుబంవద రంగాలకు ఉపాది యూనిట్లస్థాపన,చిన్న, మద్యతరహా విద్య, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాదాన్య రంగాలల్లో అర్హులైన వారందరికి రుణాలు మంజూరు చేయాలని జేసి కోరారు. పరిశ్రమ యూనిట్లస్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాఎహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సమించి ఉపాది కల్పనకు తోడ్పాటు అందించాలన్నారు. పియంఈజిపి ముద్రస్కీంరుణాలకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడముతో పాటు అర్హులైన వారందరికి రుణాలు అందించడములో బ్యాంకర్లు పూర్తి సహకారము అందించాలన్నారు. గ్రామసభలు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలకు రైతుల్లో అవగామన కల్పించాలని బా ్యంకర్లను వ్యవసాయ అదికారులను జేసి కోరారు. గత అర్థిక సంవత్సరములో 18258 స్వయం సహాయక సంఘాలకు బా ్యంకు లింకేజి రుణాల కింద 780 కోట్ల లల్యోన్ని అందికమించి 1406 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేసి 180శాతము లక్ష్యాన్ని సాదించినట్టు తెలిపారుజఅలాగే పంట రుణాల కింద 5384 కోట్లు మొత్తం వ్యవసాయ వ్యవసామ అనుబంద రుణాలు 8672కోట్లు సూక్ష్మమద్యతరమా పరిశ్రమల రుణాల కింద 1335 కోట్లు మైక్రో ఎంటర్‌కరపెజేస్ కింద 987కోట్లు విద్యారుణాల కింద రూ 46కోట్లు గృహరుణాల కింద 57కోట్లు ప్రాదాన్యత రంగాలకు 10953కోట్లు మంజూరు చేసినట్లు జేసి వివరి ంచారు. రిజర్వుబ్యాంకు నిబందనల ప్రకారము విద్యను అభ్యసించే విద్యార్తులకు విరివిరిగా రునాలు ఇవ్వాలని జేసి కోరారు. అంతకు ముందు ఎల్టియం రవీంద్రకుమారు మాట్లాడుతూ 2023-24 అర్థిక సంవత్సరములో వార్శి రుణాల ప్రణాలిక అమలుల్లో మార్చి 31నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని అదికమించినట్లు వివరించారు. ఈ రుణప్రణాలికలో వ్యవసాయ వ్యవసాయ అనుబందపారిశ్రామిక ఇతర ఉపాది రంగాలకు మంజూరు చేసిన రుణా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన ద్వారా వివరించారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా యాప్

**: వంద శాతం గర్భిణీస్త్రిసిలను రిజిస్ట్రేషన్ చేయాలి**
**: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 04, ప్రభాతవార్త :** పిల్లల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లాలో ఉన్న పిహెచ్సిలు, హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, టిబి రోగులకు అందిస్తున్న ట్రీట్మెంట్, లెప్రసీ, హెచ్ఐవి, మలేరియా, ఆర్బీఎస్కే, పిఎంఎంవివై, అంధత్వ నివారణ కార్యక్రమాలు, ఆరోగ్యశ్రీ తదితర కార్యక్రమాల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తాను బాపట్ల జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో ఒక యాప్ ను రూపొందించి అమలు చేశామని, అదే విధంగా ఇక్కడ కూడా యాప్ ను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఈ యాప్ లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు లాగిన్ అయి పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించే విధంగా ఉంటుందన్నారు. అన్ని శాఖలు కలిసి హీమోగ్లోబిన్ శాతం, న్యూట్రిషన్,ఇతర ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ, తదనంతర చర్యలు తీసుకునే విధంగా యాప్ ఉంటుందన్నారు.. ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రిలకు వంద శాతం రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అతిసార, డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అల్లూరి ఒక పోరాట స్ఫూర్తి - జిల్లా కలెక్టర్

**: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు**



**కర్నూలు, జూలై 04, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి అని, వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. గురువారం అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజున ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.. అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకొని దేశ , సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగపర్వంలో ఏజెన్సీ ప్రాంతంలో సేవ చేసే సౌభాగ్యం తనకు కలిగిందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య , జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన రావు , జిల్లా గిరిజన మరియు సాంఘిక సంక్షేమ అధికారి రంగలక్ష్మి దేవి , డి.పి.ఓ. నాగరాజు నాయుడు , కర్నూలు ఆర్.డి.ఓ శేషి రెడ్డి ,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ఎస్టీ సంఘాల నాయకులు...ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# 10 రూపాయల నాణేలు మార్కెట్‌లో చెల్లుతాయి

**- నాణేనాలు తిరస్కరిస్తే చట్టరీత్యా నేరం....**
**- ఉత్తర్వులు రిజర్వు చేసిన రిజర్వు బ్యాంకు**



**నంద్యాల విద్య, జూలై 4, ప్రభాతవార్తః** ప్రస్తుతం ఏ చిన్న గ్రామంలోనైనా పట్టణంలోనైనా ఏ దుకాణాదారుడైన వ్యాపార సంస్థలు వినియోగదారుడు రూ.10లు, రూ.20 నాణేలు ఇస్తుంటే చెల్లవని ప్రజలు ఆర్బీఐ రిజర్వుబ్యాంకు అఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుకు స్పందించిన రిజర్వుబ్యాంకు గవర్నర్ శక్తిదాస్ ఒక ప్రకటన జారీచేసింది. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఆర్బీఐ ముద్రించిన రూ.10లు, రూ.20లు నాణేలు తిరస్కరిస్తే చట్టప్రకారం నేరం అవుతుందని హెచ్చరించారు. ఐపిసి సెక్షన్ 124 ఎ ప్రకారం తిరిస్కరించిన వారిపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈసెక్షన్ కింద 3 సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఈనాణేలు చెల్లవని వార్తలు చక్కర్లు కొడుతుండడంతో ఈవిషయంపై ప్రజల్లో అపనమ్మకం కనిపించిందన్నారు. భారత ప్రభుత్వం అమోదించిన రూ.10లు మరియు రూ.20ల నాణేలతో పాటు ధృవీకరించిబడిన కరెన్సీలు దేశంలో తిరస్కరించే హక్కు ఏవరికి లేదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వ్యాపారులు ఏవరైనా తీసుకొని పక్షంలో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

# ఏపీలో 1.81 లక్షల ఇంజనీరింగ్ సీట్లు

**నంద్యాల విద్య, జూలై 4, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నిరకాల ప్రభుత్వ, ప్రైవేట్ పరిధిలోని 245 ఇంజనీరింగ్ కళాశాలల్లో డిమ్డ్ యూనివర్సిటిలో కలిసి 1,81,732 సీట్లకు ఏఐసిటిఈ అమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారిచేసింది. సిఎస్ఈ, ఏఐ డేటా సైన్స్, ఐటీ కోర్సుల్లో 1,37,194 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలల సీట్లలో 70 శాతం కన్వీనర్ కోటాలో 30శాతం యాజమాన్య కోటలో భర్తీచేయనున్నారు. ఈఏడాది తిరుపతి, విశాఖపట్నంలలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలకు నూతనంగా అనుమతి ఇచ్చినట్లు ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని అయా కళాశాలల్లో నూతన విద్యాకోర్సులను ప్రారంభిస్తు సాంకేతిక నైపుణ్యంతో వారికి అవగాహన కల్పించి భవిష్యత్తులో స్థిరమైన ఉద్యోగం ఉండేందుకు ఈకోర్సులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్ఐకు ఘన సన్మానం

**తుగ్గలి,జూలై 4,ప్రభాతవార్త** మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రామాంజనేయులు కర్నూలు విఆర్‌కు బదిలీ అయ్యారు. కర్నూలు స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చంద్ర జొన్నగిరి ఎస్ఐగా భాద్యతలు స్వీకరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కర్నూలు విఆర్‌కు బదిలీపై వెళుతున్న ఎస్ఐ రామాంజనేయులుకు పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ చంద్ర సమక్షంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించి వీడ్కోలు పలికారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన పోలీస్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ,కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కలిసిన కాతా రమేష్‌రెడ్డి



**మిడుతూరు, జూలై04, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాను మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రంజిత్‌బాషాను కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ రంజిత్‌బాషా నందికొట్కూరు పట్టణం స్వస్థలం కావడంతో పలువురు ఆయనను కలుస్తున్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కలవడం ఒక ఆత్మీయున్ని కలిసినట్టుగా ఉందని, ఆయన ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి బాటలో నడవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపినట్లు కాతా రమేష్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగలూటి అజీజ్, పిట్టల చాంద్‌బాషా, ఇంతియాజజ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నీలకంఠ



**పత్తికొండ,జూలై 4,ప్రభాతవార్త** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును శాలువా,పూలమాలతో సత్కరించారు. బిజెపి కిసాన్ మోర్చ అసెంబ్లీ ఇంచార్జ సిసి రంగన్న,అసెంబ్లీ కోకన్వీనర్ గోవర్ధన్‌నాయుడు,బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రాంపల్లి సురేంద్ర,పట్టణ నాయకులు రామ్మోహన్,ఏబివిపి నాయకులు రోహిత్,సునీల్ తదితరులు పాల్గొనా ్నరు.

# గ్రామాల అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు -ఎమ్మెల్యే బీవీ

**- గోనెగండ్ల మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గరం గరం**

**గోనెగండ్ల జూలై 4 ప్రభాతవార్త** టీడీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతుంది.అందులో అధికారులు నిర్వక్ష్యం వహిస్తే సహించేది లేదు అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో నెలకొన్న తాగునీటి సమస్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు.రెండు మూడురోజులలో ఓహెచ్ఆర్ ట్యాంకల నిర్మాణంకు భూమి పూజ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గోనెగండ్ల ఎస్ ఎస్ ట్యాంక్ నీటి సామర్థ్యం ఎంత ఎన్ని రోజులు ఈనీరు గ్రామానికి సరిపోతాయి అని అడిగి తెలుసుకున్నారు.నా డ్రీమ్ ప్రాజెక్టు ఎంపీఎస్ సీ ఎమ్ పనులు ఎంత వరకు వచ్చాయి అని అధికారులతో చర్చించారు.అప్పట్లో ఈ పనులకు గాను రూ.13.50కోట్లు కేటాయించామని తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్య పనుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.20రోజులలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.పీఆర్ అధికారులతో మాట్లాడుతూ ఈఐదేళ్లలో ఎన్ని కిలోమీటర్లు సీసీ రోడ్లు వేశారని ప్రశ్నించారు.అందుకు గాను గోనెగండ్ల మండలంలో 2.5 కిలో మీటర్ల మేర రోడ్డు వేశామని తెలపడంతో ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు మండలంలో 2 కిలో మీటర్లు, గోనెగండ్లలో 2.5 కిలోమీటర్లు మొత్తం 4.5 కిలో మీటర్లు రోడ్డు వేసినట్లు తెలియడంతో ఆయన అధికారులపై గరం గరం అయ్యారు. మండలంలో అభివృద్ధి పనులు 40శాతం కూడా పూర్తి కాలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.పలు శాఖల అధికారులతో సమీక్షా జరిపారు.గోనెగండ్లలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సాంబయ్య,పీఆర్‌డీఈ చంద్రశేఖర్,ఏఈలు శ్రీనివాసలరెడ్డి,శివశంకర్,తహశీల్ధార్ పార్వతి, ఎంపీడీవో సోనిబాయి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.